ANDHRA BHOOMI Phone: Editorial — 74003 Office — 72244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd. A-309

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాబినెట్ 249 సెం.మీ వరకు సెం.మీ. 1కి	1-60
కాంట్రాక్టు 250 సెం మీ 12 నెలలకు ..	1-20
కంటెనీ టెండర్లు కోర్టు నోటీసులు సెం.మీ ..	2-40
కంటెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికిందరాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	88-00	88-00	40-00
అర సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

111372

సంపుటి 6 ; సంచిక 121 ★ సికిందరాబాద్ 3-2-1966 గురువారం ★ 4 పేజీలు : 8 పైసలు

కేంద్ర ఉద్యోగులకు ఈసారికి మాత్రమే కరువు భత్యం హెచ్చింపు

ఇకముందు జీవనవ్యయం పెరిగినప్పుడు ఇతర సహాయ చర్యలు గైకొనాలని నిర్ణయం

జాతీయస్థాయిలో వేతనాలవిధానానికై ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 (పి.టి.ఐ.)

పన్నెండు నెలల కాలంలో జీవన వ్యయసూచి సగటున పది పాయింట్లు పెరగడాన్ని పురస్కరించుకొని గత డిసెంబరు నుండి తన సిబ్బందికి కరువు భత్యం హెచ్చించగలనని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన దృష్ట్యా ఈ సారికి మాత్రం ఆ విధంగా హెచ్చించేటట్టూ, ఇకముందు మాత్రం ఆ సూత్రాన్ని అవలంబించకుండా ఉండేట్టు కేంద్ర ఆర్థికమంత్రికీ ముఖ్యమంత్రులకూ మధ్య నేడు జరిగిన సమావేశంలో అంగీకారం కుదిరింది

జీవన వ్యయసూచిలో పెరుగుదలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వోద్యోగులకు తరచుగా కరువుభత్యం హెచ్చించడాన్ని వ్యతిరేకిస్తున్న కొంత మంది ముఖ్యమంత్రులకు దానివల్ల కొంతవరకూ విజయం లభించింది

జీవనవ్యయం పెరుగుదలనుబట్టి కరువుభత్యం హెచ్చించే పద్ధతికి ఇక మీదట స్వస్తి చెప్పడం జరుగుతుంది. కేంద్రప్రభుత్వ సిబ్బంది వేతనాలు పెంచితే అందులో పెరిగి ప్రమాణంలోని ఇతర ఏర్పాటుకు అదనపు భారం పడుతుంది కాబట్టి దానికంటె లాభదాయకమైన పద్ధతిని ఇక మీదట అనుసరించాలని ఈ సమావేశంలో అంగీకరించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం తమ సిబ్బంది కరువుభత్యాన్ని పరిశీలించే టప్పుడు లోగడవలెనే అంతే శాతం రెండు లేక మూడు సంవత్సరాలలో పెరిగిన వేతనాల స్కేళ్ళను, ప్రభుత్వ ఆర్థికస్థోమతనూ ప్రజాశ్రేయస్సునూ దృష్టిలో పెట్టుకోవాలని అంగీకరించడం జరిగింది.

నేటి సమావేశంలో కొన్ని రాష్ట్రాల తరఫున ముఖ్యమంత్రులు పాల్గొనగా

(మిగతా 3వ పేజీలో

కేడో రేపో ప్రకటన

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 2 (పి.టి.ఐ.: యు.ఎన్.ఐ)

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం హెచ్చింపుపై నేడు ప్రకటన వెలువడ గలదని అందరూ భావించి క్షుత్పిపాసితులై చివరకు ఆ ప్రకటన రాలేదూ పడింది.

మరి రెండు మూడు రోజులలో ఆ ప్రకటన వెలువడగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కరువుభత్యం హెచ్చింపుపై కేంద్ర ప్రభుత్వం "అతి త్వరలోనే ప్రకటన చేయగలదని అధికార ప్రతినిధి తెలిపారు.

సిబ్బందిసమాఖ్య నిరసన

కరువుభత్యం హెచ్చింపుపై ప్రకటన వెలువరించకపోవడం అనవసరమైనజాప్యం చేయడమే. కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గం తీవ్ర నిరసన తెలిపింది.

ఈ కార్యవర్గం నేడు ఇక్కడ అత్యవసర సమావేశం జరిపి పై విధంగా నిరసన తెలుపుతూ తీర్మానించింది.

రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు

సిఫార్సులు పంపవలసినదిగా ప్రదేశ్ సంఘాలకు కామరాజ్ లేఖ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 (పి.టి.ఐ: యు.ఎన్.ఐ)

రాజ్యసభకు జరుగనున్న ఎన్నికలలో పోటీ చేయడానికి పార్టీ అభ్యర్థుల పేర్లను యీ నెల 20 వ తేదీ లోగా సిఫార్సు చేయవలసినదిగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలను కోరారు.

నలుగురు నామినేటెడ్ సభ్యులతో సహా 78మంది రాజ్యసభ సభ్యులు ఫిబ్రవరి నెల 2వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఇవికాక సభ్యులు రాజీనామా చేయడంవంటి కారణాలవల్ల నాలుగు ఖాళీ లేర్పడ్డాయి.

ఎన్నికల సంఘం కాలక్రమంగా నిర్ణయించి చేసిన తేదీల ప్రకారం మార్చి 11వ తేదీవాటికి నామినేషన్లు దాఖలు చేయాలి. మార్చి 26వ తేదీన పోలింగ్ జరుగుతుంది

పి.సి.సి. అధ్యక్షులు పంపిన సిఫార్సులను పరిశీలించి అభ్యర్థులను నిర్ణయించడానికి కేంద్ర పార్లమెంటరీబోర్డు యీ నెల 21, 22 తేదీలలో సమావేశం కానున్నదని తెలుస్తున్నది

రాజ్యసభ నుండి పదవీ విరమణ చేస్తున్న 78మంది సభ్యులలో 54 మంది కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ తాయఁగా 42 స్థానాలను గెలుచుకోగలదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. మడియన్ అన్నారు.

రాష్ట్రాల వారీగా ఎన్నికకానున్న ఖాళీలను పదవీ విరమణ చేస్తున్న కాంగ్రెస్ సభ్యులు అందులో కాంగ్రెస్ పార్టీ తిరిగి గెలుచుకోగలిగే సీట్లూ పరిస్థితులు ఉన్న స్థానాలనుగురించి ఎ.ఐ.సి.సి. తయారు చేసిన పట్టి యీ విధంగా ఉన్నది.

ఆంధ్ర 6-5-6, అస్సామ్ 3-2-3, బీహార్ 7-7-5, గుజరాత్ 4-4-3, మధ్యప్రదేశ్ 6-4-3, మద్రాస్ 7-6-4, మహారాష్ట్ర 7-5-3, మైసూరు 4-4-3, పంజాబ్ 1-1-0, పంజాబ్ 4-4-3, రాజస్థాన్ 3-3-2, ఉత్తరప్రదేశ్ 11-5-7, పశ్చిమ బంగాల్ 5-5-3, ఢిల్లీ 1-1-1, మణిపూర్ 1-1-1.

కేరళనుండి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురు సభ్యులలోను ఇద్దరు పదవీ విరమణ చేస్తున్నారు.

ఐతే కేరళ అసెంబ్లీని రద్దుచేయడం వల్ల ఇప్పుడు ఆరాష్ట్రంనుండి రాజ్యసభ ఎన్నిక జరుగదు.

రాష్ట్రశాసన మండలులనుండి కూడా 177 మంది పదవీ విరమణ చేస్తున్నారు. ఇందులో 126 మంది కాంగ్రెస్ సభ్యులు.

1967 లో జరిగే జనరల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను తయారు చేయడానికి గాను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని మే నెలలో ఏర్పాటు చేయవచ్చునని తెలుస్తున్నది. ఇందుకు గాను ఎ.ఐ.సి.సి. మే నెలలో సమావేశం అవుతుంది.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశం 14 వ తేదీన ప్రారంభం

హైదరాబాద్. ఫిబ్రవరి 2

ఆంధ్రప్రదేశ్ శాసన సభ బడ్జెట్ సమావేశం యీ నెల 14వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు అసెంబ్లీ హాలులో ప్రారంభమౌతుంది

శాసన మండలి కూడా ఆ రోజు మధ్యాహ్నం 12గంటలకు సమావేశమౌతుంది

ఆహార పరిస్థితి పై ఈనెల 13 వ తేదీన ముఖ్యమంత్రులచర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (పిటిఐ)

ఆహార పరిస్థితిపై చర్చ జరిపే నిమిత్తం పై పూర్ కాంగ్రెస్ పక్షాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రులు ఈ నెల 19 వ తేదీన ఇక్కడ సమావేశ మవుతారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, ఫిబ్రవరి 2

ప్రారంభ ధర	28-65
ముగింపు ధర	28-65

బీహార్‌కు 15 కోట్ల లోటు బడ్జెట్

పాట్నా, ఫిబ్రవరి 2 (పి.టి.ఐ)

1966-67 సంవత్సరపు బీహార్ బడ్జెట్‌లో మొత్తం 15 కోట్ల 78 లక్షల తరుగు చూపించారు.

ఆర్థికమంత్రి కార్యతలుకూడా నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.బి. సహాయ సమర్పించారు.

సంచార న్యాయస్థానాలు నెలకొల్పాలని యోచన

హైదరాబాద్ ఫిబ్రవరి 2

నగరంలో సంచార న్యాయస్థానాలను నెలకొల్పే ప్రతిపాదనను స్థాయీ సంఘం పరిశీలిస్తున్నట్టు మేయర్ శ్రీమతి పరోణికా పుల్లారెడ్డి నేడు పత్రికా గోష్ఠిలో వెల్లడించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హోంసెక్రటరీ ఇందుకు సుముఖంగా ఉన్నట్టు ఆమె తెలియజేసారు.

అత్యవసర పరిస్థితిని రద్దు చెయ్యాలని జయప్రకాశ్ సూచన

కలకత్తా, ఫిబ్రవరి 2 యు.ఎన్.ఐ

రక్షణ నిబంధనలను ఉపసంహరించాలనీ అత్యవసర పరిస్థితినిరద్దుచెయ్యాలనీ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు సూచించారు

కాన్పెంట్ ఎన్క్లేవ్ కుదుర్పుకున్నందున అత్యవసర పరిస్థితి కొనసాగింపులో అర్థం లేదని ఆయన ఇక్కడ ఒక సభలో అన్నారు.

పాకిస్తాన్ హెలికాప్టర్ కూలిన ప్రమాదంలో 25 మంది మరణం

ఢాకా, ఫిబ్రవరి 2 (ఎ.ఎఫ్.పి

పాకిస్తాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఒక హెలికాప్టర్ విమానం గురువారం ఢాకా ప్రాంతంలో కూలిపోయి పలితంగా 25 మంది మరణించారు. ఒకే ఒక వ్యక్తి ప్రాణాలతో బైటపడ్డాడు.మందపూరుకు మూడు మైళ్ళ దూరంలో ఈ ప్రమాదం సంభవించినది.

హైదరాబాద్‌లోనే స్థిరపడాలని దేశముఖ్ దంపతుల నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1

డాక్టర్ చింతామణి దేశముఖ్ ఆయన సతి శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ఉభయులూ వచ్చే సంవత్సరం నుండి నగరంలోనే స్థిరపడిపోతారు.

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ఈ విషయం నేడు ఇక్కడ వెల్లడించారు.

డాక్టర్ సి.డి. దేశముఖ్ ప్రస్తుతం ఢిల్లీ విశ్వవిద్యాలయి వైస్ చాన్సలర్‌గా ఉంటున్నారు. ఆపదవీ కాల పరిమితి ఈ సంవత్సరం పూర్తి అవుతుందని ఆమె చెప్పారు.

నగరంలోను, పరిసరాలలోనూ సాంఘిక, విద్యా కార్యక్రమాలలో నిమగ్నం కావాలని తాము ఉభయులు నిర్ణయించుకున్నట్టు ఆమె చెప్పారు.

తెలంగాణా జిల్లా కేంద్రాలన్నిటిలోనూ నర్సింగ్ కోర్సులను ఏర్పాటు చేయాలని ఆంధ్ర మహిళా సభకు రాష్ట్రప్రభుత్వం మాటిచ్చినదని శ్రీమతి దేశ్‌ముఖ్ తెలిపారు.

తాష్కెంట్ ఒప్పందంపై సుప్రీంకోర్టుకు జనసంఘం ఫిర్యాదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (పి.టి.ఐ)

పార్లమెంట్ అనుమతిని పొందకుండా హాజీపీర్, కార్గిల్ టిత్వాల్ ప్రాంతాలనుండి వైదొలగడానికి కేంద్ర ప్రభుత్వానికి హక్కులేదని జనసంఘం సుప్రీంకోర్టుకు నివేదించనున్నట్టు జనసంఘం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయీ నేడు ఇక్కడొక బహిరంగసభలో వెల్లడించారు

తాష్కెంట్ ప్రకటనలో పైన పేర్కొన్న ప్రాంతాల నుండి వైదొలగడానికి సంబంధించిన అంశం లోగడ ప్రధాన మంత్రి ఇచ్చిన వాగ్దానాలకు విరుద్ధమనీ, అందువల్ల సుప్రీంకోర్టులో కేంద్రం హక్కును సవాలు చేయడలేదనీ ఆయన అన్నారు.

తాష్కెంట్ ప్రకటన పట్ల నిరసన తెలియచేస్తూ యీ నెల 15 వ తేదీన పార్లమెంట్ ముందు ప్రదర్శన జరపాలని భారతీయ జనసంఘ్ నిర్ణయించినది

సుచేతా సింగ్ ఢిల్లీకి కొనిరాక

రోటక్‌లో మేజస్ట్రేట్ సమక్షంలో హాజరు పరచడానికి పోలీసు అధికారుల ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (యు.ఎన్.ఐ.)

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్ కైరాన్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన సుచేతాసింగ్‌ను నేపాల్ నుండి నేడు ఇక్కడకు కొనిరాగా మేజిస్ట్రేటువద్ద హాజరుపరచే నిమిత్తం అతనినిరోటక్ తీసుకువెళ్లారు. పోలీస్ జంబోబస్సులో సుచేతాసింగ్‌ను విమానంలో ఇక్కడకు తీసుకువచ్చారు. ఆ విమానం నేటి సాయంత్రం 8 గంటల 58 నిముషాలకు పాలంవిమానాశ్రయానికి వచ్చింది.

సుచేతాసింగ్‌ను విమానాశ్రయంనుండి నేరుగా రోటక్ తీసుకువెళ్లారు.

సుచేతాసింగ్‌తో అయన న్యాయవాది శ్రీ బల్ రాజ్ క్రిశానుకూడా వచ్చాడ నివ్వలేదు.

సుచేతాసింగ్‌ను ఇండియాకు అప్పగించడం న్యాయశాస్త్ర విరుద్ధమనీ, అతనిపై సంబంధించి ఈ విషయంపై సుప్రీంకోర్టుకు వెళతానని ఆ న్యాయవాది చెప్పారు.

ఢిల్లీ జర్నలిస్టుల నిరసన

నేపాల్ నుండి సుచేతాసింగ్ రాకను పురస్కరించుకుని పాలెమ్ విమానాశ్రయానికి వెళ్ళిన రిపోర్టర్లు, ఫొటోగ్రాఫర్ల పట్ల విమానాశ్రయం అధికారి, పోలీసులు దౌర్జన్యంగా ప్రవర్తించడం పట్ల ఢిల్లీ జర్నలిస్టుల యూనియన్ నేడు కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలియచేసినది.

సేనల ఉప సంహరణ కార్యక్రమంలో ప్రథమ ఘట్టం పూర్తి

చండీగఢ్, ఫిబ్రవరి 2 (పి టి ఐ)

అధీన రేఖ ప్రాంతం నుండి సేనల ఉపసంహరణ కార్యక్రమంలో ప్రథమఘట్టం పూర్తయినదని వెస్టర్న్ కమాండ్ సేనాధికారి లెఫ్టినెంట్ జనరల్ హరిబక్ష్ సింగ్ నేడు ఇక్కడ వెల్లడించారు.

ఫిబ్రవరి 25 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉప సంహరణ కార్యక్రమం యావత్తు పూర్తి కాగలదని కూడా ఆయన పోలీసు ఉన్నతాధికారుల సమావేశంలో ప్రకటించారు.

వియత్నామ్ పై ఎజెండా దశలోనే భద్రతా మండలిలో ప్రతిష్టంభన

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 2 (రాయిటర్)

వియత్నామ్‌లో శాంతిస్థాపన కార్యక్రమాన్ని ఐక్యరాజ్యసమితి చేపట్టేటట్టు చేయడానికి అమెరికా ప్రతిపాదించిన ప్రయత్నాలు విఫలమయ్యే సూచనలు ఒకటంక కానవస్తున్నాయి. నిమిత్త ఈ విషయంలో ఏంచేయగలుగుతుందో చర్చించే నిమిత్తం భద్రతా మండలి నేడు మళ్ళీ సమావేశం జరుపనున్నది.

గత రాత్రి వాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చలలో భద్రతా మండలి ఏ మాత్రం ప్రగతి సాధించలేకపోయినది.

రష్యా ఫ్రాన్స్‌లు నాయకత్వంవహించగా పెక్కు ఇతర దేశాలు ఈ ప్రతిపాదనను ఎజెండాలో చేర్చడానికి వ్యతిరేకతను ప్రకటించినవి.

భద్రతామండలి మళ్ళీ నేడు రాత్రి (భారతకాలమానం ప్రకారం) 1;30 గంటలకు సమావేశమై ఈ విషయం పరిశీలిస్తుంది. నిన్నటి చర్చను వాయిదా వేయాలని జోర్డాన్ ప్రతిపాదనచేయగా మండలి ఈ నిర్ణయం గైకొన్నది.

ఏదేశ అంశాన్ని ఎజెండాలో చేర్చడానికి కనీసం తొమ్మిది అనుకూలమైన వోట్లు రావాలి. అందువేత జోర్డాన్ వోటుకు దీనిలో చాలా ప్రాముఖ్యమున్నదని భావిస్తున్నారు.

ఈ చర్చను వ్యతిరేకించినదేశాలు కమ్యూనిస్టు వైపువారని. ఉత్తర, దక్షిణ వియత్నామ్‌లుకాని. వియత్నాంలో అంతర్జాతీయ విమోచన సంఘటనకాని, ఏ ఒక్కదాని ప్రతినిధులుభద్రతా మండలిలో హాజరుగాలేరని పేర్కొంటూ ఆదేశాలులేనిదే మండలిలో చర్చ జరిపి నంత మాత్రాన ప్రయోజనమేమీ ఉండదని ప్రకటించారు.

రష్యా, ఫ్రాన్స్‌లు కాక చర్చను వ్యతిరేకించిన దేశాలలో మాలీ, నైజీరియా ఉగాండాకూడా ఉన్నాయి. బల్గేరియాకూడా వారితో చేరినది.

అర్జెంటైనా, ఉరుగ్వే, జపాన్, చెకోస్లొవేకియా, బ్రిటన్, న్యూజిలాండ్ కొమింటాంగ్ చైనా అమెరికా ప్రతిపాదనను బలపరచాయి.

నిన్నటి సమావేశం ఫలితం గురించి పలువురు పలు విధాలుగా వ్యాఖ్యానిస్తున్నారు. ఇది అమెరికా ప్రతిష్ఠకే పెద్ద దెబ్బ అని కొందరన్నారు. శాంతిని శాంతియుతమార్గాలు అనుసరించి చూడాలని ప్రెసిడెంట్ జాన్సన్ సంజాయిషీ చెప్పుకోడానికి ఇదో అవకాశమని కొందరన్నారు.

రైల్వే స్టేషన్ లూటీకి దారితీసిన కేరళ విద్యార్థుల ఉద్యమం

ట్రివేండ్రం ఫిబ్రవరి 2 యు.ఎన్.ఐ

మొదటినుండి హింసాత్మక రూపం దాల్చిన కేరళ విద్యార్థుల సమ్మె మూడవ రోజునేడు కూడా దౌర్జన్య చర్యలతోనే కొనసాగినది. పెట్రోలియాలు వైనరైల్వే స్టేషన్‌లపైన దాడిజరిపిన సంఘటనలు బస్సులపై రాళ్ళు విసరడం ప్రభుత్వ కార్యాలయాలపద్ధ పికెటింగ్ వంటి దౌర్జన్య చర్యలకు సంబంధించిన వార్తలురాష్ట్రం నలుమూలల నుండి తెలియ వచ్చాయి.

నర్కాల రైల్వే స్టేషన్‌ను దోపిడీ చేసి విద్యార్థులు సొమ్ము టికెట్లు అపహరించారు. ఒక ట్రెయిన్‌పై విద్యార్థులు దాడి జరిపిన ఫలితంగా ట్రివేండ్రం-క్విలన్ సెక్షన్‌లో రైళ్ళను రద్దుచేశారు.

మద్రాస్-ట్రివేండం ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్‌పై ఈరోజు స్టేషన్ వద్ద విద్యార్థులు రాళ్ళవర్షం కురిపించారు. కల్లాడ వద్ద వంతెన పై విద్యార్థులుపైలు మార్గం పికెటేశారు.

ట్రిచూరు-పూన్కునమ్ మధ్య గల "సిగ్నల్ కే"నివిద్యార్థులు పాడుచేశారు.

అంప్పీలో దౌర్జన్య మూక అమ్మకం వమ్ము.శాఖవారి జీప్‌ను దగ్ధం చేశారు. కాలికట్‌లో ఒక ప్రైవేటు బస్సుపైరు లకు విద్యార్థులు చిల్లులు పొడిచారు. కొట్టాయంలో విద్యార్థులు ఆర్.టి.సి. బస్సులకు తీవ్ర నష్టం కలిగించారు. బస్సులపై రాళ్లువిసరిన సంఘటనలు అనేక జరిగినట్టు వివిధ ప్రాంతాలనుండి వార్తలు వస్తూనే ఉన్నాయి.

కొట్టాయం, అలప్పి ఎర్నాకులం జిల్లాలలోని విద్యాసంస్థలన్నిటినీ మూసివేశారు.

ఇది ఇలా ఉండగా పోలీస్ బలుకు సంబంధించిన సంఘటనలు కూడా ఒకటి రెండు తెలియ వచ్చాయి. పోలీస్ చర్యలపై దర్యాప్తు జరపడమనే ప్రసక్తిలేదని గవర్నర్ శ్రీ జైన్ నేడిక్కడ పునరుద్ఘాటించారు.

నంబూద్రీ పాదును విడుదల చేసే దాకా నిరాహారదీక్ష పూనగలనని శ్రీ ఎమ్. ఎన్. గోవిందన్ నాయర్ నేడు క్విలన్‌లో ప్రకటించారు.

కేరళలో ఆందోళనను బలపరుస్తూతాను కూడా తోటి "కామ్రేడ్"లతో నిరాహారదీక్ష పూనగలనని నంబూద్రిపాద్ ప్రకటించారు.

ఇది ఇలాఉండగా తమ ఆందోళన కొనసాగగలదని విద్యార్థులు నేడు ప్రకటించారు. సమరసమితి రేపు సమావేశమౌతున్నది.

కేరళ రాష్ట్రం అంతటా పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నది

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు బ్యాంక్ ఉద్యోగులు సుమారు 12 వేలమంది నేటి సాయంత్రం ఎర్నాకులంలో ప్రభుత్వ అవార విధానం పట్ల నిరసన తెలియచేశారు ఊరేగింపుగా వారు రాజేంద్రమైదాన్‌కువెళ్ళి అక్కడ సభ చేశారు.

గవర్నర్ ప్రకటన

కేరళలో పరిస్థితి అదుపులో ఉన్నదని కేరళగవర్నర్ శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ ప్రకటించారు. త్వరలో తిరిగి

(మిగతా 4వ పేజీలో)

రాయప్రోలుసుబ్బారావు కావ్యానికి సాహిత్య అకాడమీ బహుమతి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 (యు ఎన్.ఐ.)

వివిధ భాషలలోని 12 పుస్తకాలకు సాహిత్య అకాడమీ నేడు బహుమతులను ప్రకటించినది. తెనుగులో శ్రీ రాయప్రోలు సుబ్బారావు రచించిన "మిథ్ర మంజరి" కావ్యానికు యీ బహుమతి లభించినది.

బహుమతి గ్రహీతలకు లేఖ జారీ చారమంతకు యీనెల 20వ తేదీన రాష్ట్రపతి జాకీర్ హుసేన్ రాధాకృష్ణన్ 5 వేల రూపాయలతో ఒక చెక్కును రాగి ప్లేటుతోగల పతకాలను బహూకరిస్తారు.

సాహిత్య అకాడమీ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై యీ నిర్ణయ చేసినది. రాష్ట్రపతి అధ్యక్షత వహించారు.

కచ్ ట్రిబ్యూనల్ ప్రథమ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (యు.ఎన్ ఐ)

స్వీడన్ న్యాయమూర్తి లాగెర్ క్రెనే అధ్యక్షతన నిష్పాక్షికమైన కచ్ ట్రిబ్యూనల్ ప్రథమ సమావేశం ఫిబ్రవరి 16వ తేదీన హేగ్‌లో జరుగుతుంది.

యుద్ధ ఖైదీల పరస్పరాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (పి.టి.ఐ)

ఇటీవలి సంఘర్షణలో యుద్ధ ఖైదీలుగా పట్టుబడినవారిలో 583 మంది భారతీయులను పాకిస్తాన్ నేడు మన అధికారులకు అప్పగించగా 552 మంది పాకిస్తాన్ ఖైదీలను మన అధికారులు వారికి అప్పగించారు.

తాష్కెంట్ ప్రకటన ప్రకారం హుస్సైనీవాలావద్ద తమార్పిడి జరిగింది.

ఇంకా ఖైదీలుగా ఉన్నవారిని రెండు సార్లలో అప్పగించడం జరగవచ్చు. ఈ ఖైదీల మార్పిడి కార్యక్రమంకూడా సేనల ఉపసంహరణతోపాటు ఈ నెల 25వ తేదికి పూర్తి కావచ్చని అధికార ప్రతినిధి తెలిపారు.

అస్వస్థులుగా ఉన్నవారినీ, గాయపడినవారినీ మొత్తం 19 మందికి పైగా ఖైదీలను ఇండియా అప్పగించగా పాకిస్తాన్ అటువంటివారిని 17 మందిని అప్పగించినది.

పాకిస్తాన్ అప్పగించిన భారత ఖైదీలలో 22 మంది అధికారులూ, 20మంది జూనియర్ కమిషన్డ్ ఆఫీసరులూ, 541 మంది ఇతర హోదాలవారూ ఉన్నారు.

పాకిస్తాన్ ఖైదీలలో 15 మంది అధికారులు, 12 మంది జూనియర్ కమిషన్డ్ ఆఫీసరులూ, 526 మంది ఇతర హోదాల వారూ ఉన్నారు.

ఆంధ్రభూమి పాఠకులకు ప్రకటన

అన్ని వస్తువులతోపాటు పత్రికా ప్రచురణకు అవసరమైన ముడి పదార్థాల ధరలు కూడా హెచ్చినవి ముఖ్యంగా, విదేశాలనుండి దిగుమతి చేసుకొంటున్న న్యూస్‌ప్రింట్ ధర ఆకాశాన్నంటుతున్నది ఫలితంగా పత్రికల ఉత్పత్తి వ్యయం విపరీతంగా అనుదినం పెరిగిపోతున్నది. ఈ పరిస్థితిలో అధిక వ్యయ భారాన్ని తట్టుకోవడానికిగాను "ఆంధ్రభూమి" విడిప్రతి వెలను ఒక్క పైసా పెంచాము.

ఈ నెల 1వ తేదీనుండి "ఆంధ్రభూమి" విడిప్రతి ఖరీదు 8 పైసలు ఆదివారం 10 పైసలు ఐతే గత నెలాఖరులోగా చందాదారులుగా చేరినవారికి మాత్రం ధర మార్పు వర్తించదు.

తప్పని సరియైన యీ స్వల్ప హెచ్చింపును పాఠకులు సహృదయతతో అర్థం చేసుకుని సహకరిస్తారని విశ్వసిస్తున్నాము.

చందా రేట్లు

	ఏజంటు ద్వారా రూ.	పోస్టు ద్వారా రూ.	విమానం ద్వారా రూ.
ఒక నెలకు	2-75	—	—
మూడు నెలలకు	8-25	9-25	11-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
సంవత్సరానికి	88-00	88-00	40-00

జనరల్ మేనేజర్
ఆంధ్రభూమి

పంచాంగం

గురువారం - ఫిబ్రవరి 3

శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ శుక్ల త్రయోదశి రాత్రి (శుక్రవారుణాముగ) గం. 2-16 నిఃల వరకు. తదుపరి చతుర్దశి. ఆర్ద్రా మధ్యాహ్నం గం. 1-41 నిఃల వరకు. తర్వాత పునర్వసు. వర్జ్యం రాత్రి గం. 1-02 నిఃల నుండి 2-48 నిఃల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము. ఉదయముక్రిడారంగ సంబంధ వినయములకూ, వ్యాపారపు ఒప్పందములకూ, స్పెక్యులేషన్ కూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ, బహిరంగ సభలకూ, గృహములు, భూములు కొనుగోలుచేయుటకూ, బంధుమిత్రుల నుండి సహాయాపేక్షకూ శుభము.

వ్యాపార రంగం,-నూనెలు, నూనె గింజలు ధర హెచ్చును. వెండిబంగారములు, వస్త్రి, జనవారా, స్టాకులు షేర్లు యథాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

గురువారం, 3 ఫిబ్రవరి 66

అదుపు తప్పుతున్న ఆర్థిక వ్యవస్థ

పరమ ఆధ్యాత్మిక చింతనకు, విలువలకు, పుట్టినిల్లని మనమే మనంగా చెప్పుకుంటూవచ్చిన మనదేశం యివాళ పరమ భౌతికమైన అవసరాలు తీరక ప్రపంచ సహాయంకోసం ప్రాకులాడుతున్నది. స్వాతంత్ర్యం తరవాత మనకు యింకొక ప్రఖ్యాతి వచ్చింది. ప్రపంచంలోకల్లా పెద్దప్రజాస్వామ్య దేశం ఇండియా. ఇప్పుడు, ధన, వస్తు అహారేశ్యాది రూపాలలో విదేశాల నుండి ఆర్థిక సహాయం పొందుతున్న దేశం కూడా మనదే ఈ "ప్రఖ్యాతి"ని సైతం మనమే దక్కించుకున్నాము. అంత భారీయైన విదేశాల సహాయం పొందుతున్న దేశం మరొకటి లేదు.

సహాయం ఎక్కువవుతున్న కొద్దీ యిక్కడ మన సమస్యలు పెరుగుతున్నాయి. సుమారు పదిహేను సంవత్సరాలనుండి ప్రణాళికల పేరిట విదేశ సహాయం లభిస్తున్నా. కొంత వరకూ ఉత్పత్తి పెరుగుతున్నా. చివరి ఫలితం ఒక్కటే: అన్ని రంగాలలోనూ లోటు నానాటికీ ఎక్కువవుతున్నది. పాలకవర్గం ఎన్ని సంజాయిషీలైనా చెప్పవచ్చుగాక, వరుల సహాయావసరం పెరుగుతున్నది. ఈ లెక్కన ఎంత కాలం గడచినా స్వయం సమృద్ధి సాధించడం కష్టం. ప్రభుత్వ విధానాలలోనే లోపం ఉన్నదని స్పష్టమవుతున్నది.

ఈ ఆధ్యాత్మిక దేశానికి సుమారు డజను దేశాలనుండి హుటాహుటిన ఆహారం సరఫరా అవుతున్నది. ఆ సహాయం లేకపోతే యిక్కడి ఆధ్యాత్మిక జీవులకు తిండి లభించదు. అదీ పరిస్థితి.

నిరవధికమైన సహాయం వల్ల క్రమంగా జాతిహృదయం మొద్దుబారిందా అనిపిస్తుంది. ఆధ్యాత్మిక విలువలటుంచి జాతి శీలం బీటలు పడింది. అందుకే ఎటుచూసినా దుర్భరమైన పైరుధ్యాలు గోచరిస్తాయి. పాలకవర్గంవారి అసహజమైన ప్రబోధాలు నినిపిస్తాయి.

స్వాతంత్ర్య విప్లవాన్ని నడిపించిన గాంధీజీని పాలకవర్గం స్మరిస్తూంటుంది. తొలి ప్రధాని నెహ్రూలాంటి నేతలు తమంటి మలి ప్రధాని లాల్ బహదూర్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తుంది.

నేటి పాలకవర్గంవారు ఆత్మశోధన చేసుకుని ఒక అంశంలో హృదయపూర్వకమైన జవాబిస్తే బాగుంటుంది. గాంధీజీ తన మరణానంతరం మిగిల్చిన ఆస్తి చేతికర్ర కళ్లజోడు. భగవద్గీత ప్రతి — మొదలైనవి. అంతకన్న ఆస్తిపాస్తులు మిగల్చలేదు. లాల్ బహాదుర్ 1947 నుండీ పెక్కుసార్లు మంత్రిగా ఉన్నారు. అధికారాన్ని చవిచూశారు. భారత ప్రధానిగా ఆయన నిర్యాణానంతరం దేశానికి ఒక విషయం తెలిసింది. చివర కాయన కొంత రుణభారంతో మరణించారుగాని కుటుంబానికేమీ ఆస్తి అందివ్వలేదు తలుచుకుంటే, తక్కిన ఎందరోవలె ఆయనకూడా ధనికస్వామి కాగల్గేవారు, ఎందుకు, కాలేదు?

అన్నేళ్లు అధికారంలో ఉండి అంత నిష్కామ్యంగా బతికిన మరొక నాయకుని పేరు ఉదహరించడం కష్టం

అవినీతి, అక్రమ ధనార్జన అభియోగాలతో రాజకీయ వాతావరణం ఉక్కిరిబిక్కిరిగా తయారైంది. ఉన్నత పీఠం నుండి నిమ్న పీఠం వరకూ ఎటుచూసినా పదవీ తృష్ణ, భోగ తృష్ణ, ధన తృష్ణ— అవితప్ప మరొకటి కానరావడం లేదు.

అందుకే—ఆర్థిక విప్లవం వక్రమార్గం పట్టింది. పదిహేను సంవత్సరాల విదేశ సహాయం పొందిన తర్వాతకూడా ఆర్థిక స్థితి దిగజారిపోతున్నది. ద్రవ్యోల్బణాన్ని, అధిక ధరలను అరికటడం ప్రభుత్వానికి సాధ్యంకావడంలేదు

పాలక వర్గంవారి ప్రబోధాలు విచిత్రంగా ఉంటాయి. ప్రజలు పొదుపుచేయాలని ఆదేశిస్తారు ధరలు అనునిత్యం పెరిగిపోతూ టలేరు సమస్యా — చెతిలోని రూపాయి కొనుగోలుశక్తి తుణతుణమూ జీర్ణిస్తున్నది విలాస వస్తువుల సంగతి దేవుడెరుగు — బియ్యం, వంటనూనె, కూరగాయలు, పప్పుదినుసులు, అఖరికి కొబ్బరికాయ, అన్నింటి ధరలూ ఆకాశాన్నంటుతూంటే దినం గడవడం రానురాను అసాధ్యమవుతూంటే, ఎవరు పొదుపు చెయ్యాలి? ఎలా చెయ్యాలి? ప్రభుత్వమే ధరలు ఎక్కువ చేస్తున్నది. కార్డులు, కవర్లు, టెలిగ్రామ్, టెలిఫోన్ చార్జీలు, రైల్వే చార్జీలు అన్నీ ఎక్కువ చేసుకుంటూ పోతున్నది. ఆఖరికి రైల్వే స్టేషన్లలో కాఫీ టీ, ధరలు కూడా తాజాగా పెంచారు. ఖర్చులు పెరిగిపోతున్నాయి. కాబట్టి ధరలు పెంచవలసి వచ్చిందని రైల్వేబోర్డువారు ప్రకటించారు. పత్రికా వాణిజ్య వర్గాలూ, ప్రభుత్వమూ పోటీపడి అన్నింటిధరలూ ఎక్కువ చేస్తూంటే సంపన్నులు మినహా తక్కిన ప్రజల గతి ఏంకాను? వాళ్ల ఆదాయం పెరగదు; ధరలు మాత్రం నిముష నిముషం పెరుగుతాయి.

ఈ ఆర్థిక దుస్థితిని పూర్తిగా విస్మరించి ప్రజలందరూ పొదుపు చెయ్యాలని పాలక వర్గంవారు ప్రబోధిస్తారు! వారికి యథార్థ స్థితితో సమిత్తం లేదు. నినాదాలు వల్లించడమే పని!

ఏ అంశం తీసుకున్నా ఇదే వైరుధ్యం, గోల్మాండ పథకాన్ని విజయవంతం చేయాలని ప్రచారం చేస్తారు గాని, సంపన్న వర్గాలను మాత్రం కదలించలేకపోతున్నారు. గారడీవాని మామిడి మొక్కవలె ఒక కొత్త ధనిక వర్గం రాజకీయ ప్రాపకంవల్ల వృద్ధి చెందుతున్నది. వాళ్ల విజృంభణను అరికట్టడానికి పాలకవర్గం ప్రయత్నించదు. అటువంటి ఉద్దేశం ఉన్నట్లు కూడా కనబడదు. కొద్ది వర్గాలు అవలీలగా శ్రమలేకండా అతి త్వరలో ధనికశక్తిని పెంచుకుంటూంటే అశేష ప్రజలు స్వల్పాదాయాలతో, అధిక ధరలతో నలిగిపోతున్నారు

ఈ ఆధ్యాత్మిక దేశంలో ఉన్నంత అక్రమధనార్జన తృష్ణ, భౌతికతృష్ణ, సాంఘిక వ్యతిరేక ప్రవర్తనకు రక్షణ-ప్రపంచంలో యింకెక్కడా లేదు. నైతిక విలువలు శిథిలమై. ఆర్థిక వ్యవస్థ పెడదారి పట్టింది. బాధ్యులెవరో పాలకవర్గానికి తెలుసు. ఈ దుస్థితిని మార్చడానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే తప్ప దేశాన్ని యింకా క్లిష్టదశ ఆవరిస్తుంది. ప్రపంచ దేశాలు ఎంత కాలమని ఆదుకుంటాయి? గొప్ప ఆధ్యాత్మిక దేశం చివరకు పెద్దఅక్షయపాత్రగా తయారవడం శోచనీయం కాదా? పాలకవర్గంలోనూ ధనిక వర్గాలలోనూ సాంఘిక చైతన్యం త్వరితంగా రావాలి ఇలా ఎంతోకాలం గడవదు. ఇప్పటికైనా మేలుకోవడం మంచిది. నినాదాలు ఎల్లకాలమూ పనిచేస్తాయనుకోవడం భ్రాంతి.

రాష్ట్రీయాదవ సభలు మే నెలలో జరపడానికి కార్యవర్గం నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 2

స్వర్గీయ ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి, విజయపాడ మాజీ పురపాలక సంఘ అధ్యక్షుడు డాక్టర్ గోవింద రాజులు యాదవ్‌ల మృతికి సంతాపం ప్రకటిస్తూ రాష్ట్రీయాదవమహాసభ కార్యవర్గం గత నెల 30న ఇక్కడ జరిగిన సమావేశంలో ఒక తీర్మానంచేసింది మహాత్మాగాంధీకి జోహార్లు అర్పిస్తూ రెండు నిమిషాలపాటు మౌనాన్ని పాటించింది స్థానిక హిందూహైస్కూలులో గత నెల 30న జరిగిన రాష్ట్రీయాదవ మహాసభ కార్యవర్గ సమావేశానికి శ్రీ జి. వెంకటేశ్వరరావు యాదవ్ అధ్యక్షత వహించారు. సమావేశానికి వివిధ జిల్లాలకు చెందిన ప్రతినిధులు హాజరైనారు.

మహాసభ పక్షాన వెలువడే యదుకుమార్ పత్రికను అతిధికంగా అభివృద్ధి చేయడానికి. యాదవ హాస్టళ్ళను నెలకొల్పడానికి అర్హులైన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వడానికి, సమావేశ సభ్యులు నిశ్చయించారు.

రాష్ట్రీయాదవ మహాసభ సమావేశాలు వచ్చే మే నెలలో హైదరాబాదులో జరపడానికి మహాసభ కార్యవర్గం నిశ్చయిస్తూ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ జి. గండయ్యయాదవ్ అధ్యక్షతన ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసింది.

పంజాబ్ శనగలలో లంకపప్పు కల్తీ: కడపవాసుల ఫిర్యాదు

(ఆంధ్రభూమి విలేకరి)

కడప, ఫిబ్రవరి 1

పంజాబ్ నుండి కడపజిల్లాకు దిగుమతి అయిన సెనగపప్పులో లంకపప్పు కల్తీ కలిపినట్లు స్థానికి పౌరులు ఫిర్యాదు చేస్తున్నారు

ఆంధ్రభూమి విలేకరి కడపకలెక్టర్ శ్రీ ఆర్. యం. శాస్త్రిని కలుసుకొని ఈవిషయాన్ని ఆయనదృష్టికి తీసుకొనిరాగా రాజంపేట, బద్వేల్ తాలూకాలనుండి ఇదేమాదిరి ఫిర్యాదు అందిందని తెలియచేసారు.

ఈ విషయంలో ప్రజలనుండి వచ్చే ఫిర్యాదులపై వెంటనే దర్యాప్తుజరపి నివేదికలు పంపవలసిందని ఆయన్ను కోరుగు ఆర్. డి. వోను ఆదేశించడం జరిగిందని కలెక్టరు శ్రీశాస్త్రి తెలిపారు. ఈ సెనగపప్పులో కల్తీచేసినట్టు ప్రజలనుండి వచ్చిన ఫిర్యాదు ఆధారపై ప్రభుత్వ నివేదించులుఅందేలోపలకు వీటిని విక్రయించవద్దని దుకాణదార్లకు ఉత్తర్వులు జారీచేయనున్నట్టు ఆయన చెప్పారు. బోకువర్తకుల వద్దనుండి సెనగపప్పు నిల్వలను తీసుకొని వెళ్లవలసిందని చిల్లరవర్తకులను వర్తకులు చేయవద్దని జిల్లాఅధికారులు ఆదేశించడం జరుగుచున్నదని శాస్త్రి తెలిపారు.

కడపజిల్లాలో సరఫరా చేయడానికి సుమారు 2వేలటన్నుల అక్కుళ్లుపిప్పయ్యం నిల్వలుఉన్నాయని కలెక్టరు తెలిపారు. అక్కుళ్లుపిప్పయ్యం కొనడానికి ప్రజలు ముందుకు వస్తున్నట్టు తెలుస్తున్నది.

రాజకీయ పర్యావలోకనం

భారత విదేశాంగ విధానం-పరిశీలన

ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య పోరాట విరమణజరిగినప్పటినుండి ఈ రెండు దేశాల నాయకులతోపాటు పాశ్చాత్య దేశాలు. ముఖ్యంగా అమెరికా తమ తమ విధానాలను పునఃపరిశీలించుకొంటున్నాయి. ఇలాంటి పరిస్థితి వాస్తవానికి 1962 లోనే ప్రారంభమైనది క్యూబాలో రష్యా వెనక్కు తగ్గటం. భారత దేశంపై చైనా దురాక్రమణ. చైనా రష్యాలమధ్య విభేదాలు ఇందుకు తార్కాణంగా చూపవచ్చు. మనదేశ విధానాల దృష్ట్యా చూస్తే పాకిస్తాన్ నాయకత్వంలో కాశ్మీరు సమస్యపట్ల వచ్చిన నైరాశ్యంవలన చైనా పాకిస్తాన్‌లోకి పోవటానికిగూడా వారువెనుదీయటంలేదు. దక్షిణ వియత్నాంలో, ఆగ్నేయాసియాలో అమెరికా జోక్యం ఇండో చైనాలో కమ్యూనిస్టులతో కూడిన జాతీయ ఐక్య సమితి అనుభవాలు దృష్టిలో పెట్టుకోవాలి. ఈ మార్పుల వలన ప్రపంచశక్తుల తారతమ్యాలలో మార్పులు కనబడుతున్నాయి. పాశ్చాత్య ప్రపంచం ఆక్రద్ధ వహిస్తే తప్ప సోవియట్ రష్యా బలవంతంగా తన ప్రభావాన్ని విస్తరించే కొనే ధోరణిలో లేదు. అలాగే కమ్యూనిస్టుల ఐక్యతగూడా అంతంత మాత్రంగానే ఉన్నది. అమెరికా, రష్యాలు జోక్యం కల్పించుకొనే ప్రపంచయుద్ధ ప్రమాదాలు కనిపించటం లేదు. దీనివల్ల ఆగ్రరాజ్య కూటాలలో భేదాభిప్రాయాలు ఎక్కువై ఆయా దేశాలు తమకూటమితో నిమిత్తంలేకుండా ఇతర దేశాలతో సంబంధం పెట్టుకునే అవకాశం ఉంది. చేతో సెంటో, వార్సాసైనిక ఒప్పందాలు లిరోపాలో శాంతిని సెలకొల్పుతున్నాయి.

ప్రపంచంలో జరుగుతున్న మార్పులనుసరించి భారత-పాకిస్తాన్ విధానాలు ముఖ్యంగా ఇండియా విధానాలు దేశావసరాలకు తగినట్లుగాక లేవు. గతమూడు సంవత్సరాలనుండి మాత్రమే భారత దేశం స్వదేశీపద్ధతి నవలంబించే పద్ధతి బయటనుంచి జరిగింది. ఉదాహరణకు 1962 అక్టోబరులో రష్యావారు భారత ప్రధానిని చైనా సోదరత్వాన్ని విడమరచారు. చైనా దురాక్రమణగురించి రష్యాకు ముందుగానే తెలియటంలో ఆశ్చర్యంగూడా లేదు. ఇండియాపై దురాక్రమణ చేయటం దోషంకాదని రష్యా మద్దతుయిచ్చిందీనూడా. (చైనా రష్యా విభేదాలు అనే గ్రంథంలో విలియం, గ్రిఫిత్ వివరణ చూడవచ్చు.) (ప్రాచ్య-పాశ్చాత్య దేశాల ప్రచ్ఛన్న యుద్ధంలో క్యూబా సంఘటన వరకు భారతదేశం తటస్థంగా ఉన్నా చైనా దురాక్రమణ వెదురుతోపటానికి పాశ్చాత్యులు దేవరతగుగా సైనిక సహాయాన్ని తెలియజేసారు. ఇటీవల జరిగిన పోరాటంలో తద్విన్నంగా రష్యా—అమెరికాలు తమ పాత్ర నిర్వహిస్తాయని భావించబడినా, ప్రపంచం అంతా దురాక్రమణ దారుని నిర్ణయించటానికి నిరాకరించి కాల్పుల విరమణకు శాంతియుత పరిష్కారానికి విజ్ఞప్తి చేసారు.

భారతదేశం ఏకాకిగా ఉండటానికి గూడా సిద్ధంగా ఉంటాయి. పాశ్చాత్య ప్రపంచం కాశ్మీరును భారతదేశం అంతర్భాగంగా గుర్తించనందున వారిధోరణి మనం అర్థం చేసుకోవచ్చు. పాకిస్తాన్ దురాక్రమణదారుగా వారు ఖండించకపోవటంగూడా అనూహ్యంకాదు, పైగా దురాక్రమణదారుని. కాదితుని తేలా నిర్ణయించకుండా కేవలం భారతదేశాన్ని పొగడటంగూడాకద్దు. గతంలో బెర్లిన్, కొరియా, వియత్నామ్, కాంగో, ముఖ్యంగా టిబెట్ సమస్యల పట్ల మన ధోరణి గూడా సేటి పాశ్చాత్యుల ధోరణివలె ఉండేది. అందులోనూ మన రక్షణ సమస్యతో ప్రత్యక్షసంబంధం కలది టిబెట్ సమస్య. ప్రజాస్వామ్యాన్ని రక్షించటానికి మనం పేరుతో కాశ్మీరు స్వయం నిర్ణయ ప్రతిపత్తి పేరుతో సైనిక బలాన్ని వినియోగించటానికి తేడా గమనించకపోవటం పాశ్చాత్యుల గుడ్డితనాన్ని సూచిస్తున్నది. కాని కచ్‌లో పాకిస్తాన్ దురాక్రమణచేసిన తరువాత అమెరికా వారి ధోరణి ఊహించని విధానాలైనది.

కాని భారతీయులు అనుకోనిది జరగటం ఒకరష్యా విషయంలోనే. 1962లో చైనా దురాక్రమణ జరిగినప్పుడు మన అలీనవిధానంవలన రష్యా చైనా మధ్య విభేదాలు పొడచూపాయని తప్పుగా భావించటం జరిగింది. చైనాతో స్నేహ వాత్సల్యంగా సంప్రదింపులుజరిపి సమస్యను పరిష్కరించుకోవచ్చును బహుశ కృశ్చేవ్ భావించి ఉండవచ్చు. 1965 జూలైప్రెసిడెంట్ లో అంతరపుటవిభేదానికి పూర్వం చైనా-రష్యాల మధ్య స్పర్థలు వ్యక్తిగత కారణాలవల్ల వచ్చినవి భావని, అధ్యక్షత భావిలో సమసిపోయే అవకాశంలేదని స్పష్టమైనది. అందుకే ఆసియాఖండంలోకాల్పత్తేసి హితులను సమకూర్చుకోవటం సహజంగా రష్యా ప్రయత్నాలలో ఒకటి కృశ్చేవ్ పతనం కాకముందే పాకిస్తాన్ పట్ల దృష్టి ధోరణి బహిర్గతమైనది. ఆ తరువాత సంఘటనలు వారి సంబంధాన్ని బలపరిచినాయి. ఉదాహరణకు భారత దేశానికి అనుకూలమని భావించబడే ఒక లేఖనిస్తే పత్రిక 1966 సెప్టెంబరు రెండవ వైరోలో నుండి వచ్చిన వార్తను జలా ప్రచురించింది. 'రష్యా కాశ్మీరు విషయంలో ఇకపీటోను ఉపయోగించదని పాకిస్తాన్‌కి లోపాయ్ కారీగాహామీ యిచ్చింది. ఈ ధోరణిని వ్యతిరేకించే స్థితిలో భారతదేశంలేదని రష్యానమ్మకం. పాకిస్తాన్ కురాజకీయంగా ఇతర విధాల మద్దతు యివ్వటానికిగూడ అమోదం తెలిపింది. (కరాచీలోని రాయబార వర్గాలవారు ఈ సమాచారాన్ని ధృవపరచినట్లు విలేఖరి పేర్కొన్నాడు.) పాకిస్తాన్‌కు అనేక విధాలుగా సహాయం చేయటానికి రష్యా హామీ యిస్తూ రెండు దేశాల మధ్య సంబంధాలు దృఢపరచటానికి అనువుగా సంప్రదింపులు జరపాలని నిర్ణయించింది. ఒకవైపున కాశ్మీరు సమస్యపట్లపోరాటం జరుగుతుండగా రష్యా యిలా ప్రవర్తించటం చైనా, రష్యా కలహాల పతితంగా అని భావించవచ్చు. ఈ ధోరణిలో సాగిపోవటానికి ఎలాంటి అవాంతరాలు వచ్చినా వాటి నెదుర్కొనేందుకు మాస్కో సిద్ధపడింది.

అలీన విధానం ప్రయోజనకరమా?

అలీన విధానంవలన భారత దేశానికి జరిగిన ప్రయోజనం చాలా తక్కువ ఏమీ లేనట్లే. ఈ విధానాన్ని అనుసరించినందువలన రెండు కూటముల నుండి సైనిక ఆర్థిక సహాయాన్ని పొందగలిగామని అనటంకద్దు. ఇండియా ఎలాంటి విధానాన్ని అనుసరిస్తే బాగుంటుందో నిర్ణయించేముందు అలీనవిధాన ప్రయోజనాలను పరిశీలించటం అవసరం

1954-64 మధ్య పాకిస్తాన్‌కు అమెరికా నుండి 700 కోట్ల రూపాయల విలువగల సైనిక సహాయం లభించింది.

మూలం: ఏ. బి. షా

అనువాదం: ఎన్.ఇన్నయ్య

అలీనం కావటంవలన అలాంటి అభ్యర్థనను మనం నిరాకరించాం. లేకుంటే దాదాపు పాకిస్తాన్‌కంటె రెట్టింపు సహాయం లభించేది. చైనాదురాక్రమణ జరిగినప్పుడు ప్రపంచమంతటాకొనగోలు చేయవలసివచ్చింది దీనివలన అమెరికా నుండి తదితర పాశ్చాత్య దేశాల నుండి 40 కోట్ల విలువగల సహాయంమాత్రమే లభించింది. రష్యా అరు-మిగ్ విమానాలను ఓడపై పంపుతానని హామీయిచ్చింది. దానితోపాటు ఇండియాలో మిగ్ విమానాలు తయారుచేసే కర్మాగారం నెలకొల్పుతానని చెప్పింది. ఆ ఫ్యాక్టరీ 1966లో విమానాలు తయారుచేయటం ఆరంభించాలని అంచనా. అయితే ఆ ఫ్యాక్టరీ పూర్తిగాకపూర్వమే. పాశ్చాత్యులవలె, రష్యాకూడా పాకిస్తాన్‌తో రాజకీయ సంబంధాలు చక్కదిద్దుకోమని మనల్ని ఒత్తిడిచేయొచ్చు. చైనా రష్యా విభేదాల దృష్ట్యాను, రష్యా మనకుచేసే సహాయంవలనమా యీకోరిక అసమంజసం కాదనేవారి ఉద్దేశం. ఒకవేళరష్యా యిలాంటి కోరిక కోరితే ఆశ్చర్యపడనక్కరలేదు.

ఆర్థికసహాయంచూద్దాం: పాశ్చాత్యుల నుండి పాకిస్తాన్‌కు లభించిన ఆర్థిక సహాయము ఇండియాకు చేయబడిన దానికంటె మూడు రెట్లు అధికంగావున్నది. రష్యా మనకుచేసే ఆర్థిక సహాయంవలన అట్టేతేడారాదు. 1964 సెప్టెంబరువరకు రష్యాయిచ్చిన సహాయం 152.68 కోట్ల రూపాయలు. అమెరికా చేసిన సహాయం 1980.55 కోట్ల రూపాయలు యుద్ధానంతరం భారతదేశానికి ఏ రూపేణా అయితేనేమి అమెరికా యిచ్చిన సహాయం మొత్తం 52.2 శాతం కాగా రష్యా 9.8 శాతం మాత్రం యివ్వగలిగింది. ప్రపంచబ్యాంక్ 12.2 శాతం, సత్కిమకర్మని 7.7 శాతం, ఇంగ్లండ్ 6.4 శాతం యిచ్చాయి. అంటే ఇండియాకు లభించిన మొత్తం 5200 కోట్ల రూపాయలలో యిలా విభించుకోవాలి. పి. ఎల్. 480 సహాయాన్ని పరించి అమెరికా నుండి 1386 కోట్ల రూపాయల విలువ లభించింది. (వివరాలకు 1965 నవంబరు 25వ టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఫైనాన్స్ ఎడిటరీ రచన చూడవచ్చు.)

ఇక్కడ సూచించిన ప్రకారం, ఇండియా ఆయా దేశాలలో ఏ ఒక్క సహాయాన్నీ తృప్తికరించేస్థితిలో లేదు. భారతదేశాభివృద్ధికి ఆదునికంగా సెక్యులర్‌గా మన ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోటానికి అలీనవిధానం మనకేవిధంగానూ తోడ్పడలేదని గమనించాలి కొంతమంది పాశ్చాత్యులమద్దతుమాత్రం ఈ అలీనత్వానికి లభించింది దీనివలన మనకు రెండుప్రధాన మైనవట్టాలున్నాయి. అలీనవిధానం-నియంతృత్వప్రమాదాలను విస్మరించింది, ఆగ్నేయాసియాలో భారతదేశపాత్రను అక్కడ శాంతి సుస్థిరతకు యీ దేశం భౌగోళికంగా నిర్వహించవలసిన పాత్రను మన మేధావులు గమనించలేదు. మనది ప్రపంచ ప్రజాస్వామ్యదేశాలలో ద్వితీయ స్థానాన్నాక్రమించింది. ఆఫ్రికా ఆసియా ఖండాలలో మనదే పెద్ద ప్రజాస్వామిక దేశం. కనుక కమ్యూనిస్టు దురాక్రమణకు గురి అవుతున్న, కాకోతున్న దేశాలకుఅండగా ఆదర్శంగానయినా మనం నిలబడగలిగేదా గత్యంతరం లేనట్టుగా, అగ్రకూటములలోనేనోనో కలసిపోవాలి. ప్రపంచ వ్యాప్తంగా నియంతృత్వానికి ప్రజాస్వామ్యానికి జరిగే పోరాటంలో ఇండియా పాల్గొనకుండా చూస్తూ ఊరుకోలేదు. ఇండియా ప్రజాస్వామిక దేశంగా వున్నన్నిరోజులూ కమ్యూనిస్టునైనా కాకపోవచ్చు. పైగా చిన్న దేశాలకు మనదేశం ప్రత్యామ్నాయం చూపగలుగుతున్నది. ఇండియావంటి దేశానికి ప్రపంచ పోరాటాల్లో స్థానం లేకపోవటం అనంతవం. అంతర్జాతీయ రంగంలో ఇండియా ఆశ్రద్ధ చేయబడజాలనంతటి పెద్దదేశం కేవలం విస్తీర్ణంలోనేగాక శక్తి సంపదలలోనూ ఇండియా భారీ దేశమే. ఒకేసారి ఋషిగానూ, రాజకీయ నేతగానూ వుండటం కుదరదు 1962లో చైనా దురాక్రమణ జరిగే వరకూ మనతటస్థవిధానం అలాగే వుండేది.

1964 అనంతరం మన అలీన విధానం పవిత్రంగా లేదనే చెప్పాలి. కాశ్మీర్ విషయంలో మనపట్టుదలవలన. రష్యా టిటోపైనా, అరబ్బు కూటమి, ఈజిప్టుపైనా ఆధార పడవలసి వచ్చింది. వియత్నాంపైనా ఆధార పడవలసి వచ్చింది. "వియత్నాంలామటుకు రష్యాపైవున్నకు, కొంతవరకు చైనాపైవున్నకు మొగ్గారు". (1965 అక్టోబరు 11 ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఫ్రాంక్ మొరీస్) కనుక భారతదేశం పెద్దయుద్ధంలో పాల్గొనవలసి వస్తుందని ఆయన ఊహించజాలక పోయారు. రక్షణ ఆశ్రద్ధచేయబడింది. విదేశీ సహాయం కొన్ని దేశాలను సంతృప్తి పరచటానికి, కాశ్మీర్ విషయంలో రాజకీయ మద్దత్తుకై స్వీకరించటం జరిగింది. ఇతర దేశాలు, ఇతరసమస్యలు అవసరంకు పెట్టారు. ఫలితం భారత విదేశాంగ విధానం మాస్కో, పెకింగ్, కైరోలను అంటిపెట్టుకుని వుండేది. మన మార్గమంటూ ఏదీలేదు, "ఇజ్రాయిల్ పట్ల మన విధానాన్ని చూస్తూంటే ఇండియా పరిపాలించబడేది కైరోనుండా న్యూఢిల్లీ నుండా అని పరిశీలకునికి సందేహం వస్తుంది" అని ఫ్రాంక్ మొరీస్ వ్రాశారు, అమెరికాను గాని, పాశ్చాత్య ప్రపంచాన్ని తృప్తిపరచాలని ఎన్నడూ మనం అనుకోలేదు. కమ్యూనిజానికి వ్యతిరేకంగా వ్యేళ్ళా ప్రపంచాన్ని రక్షించవలసిన బాధ్యత అమెరికాకు వున్నదని భావించబడింది. విమర్శలు సహాయకారిగా చిత్తశుద్ధిగా లేకపోయినా వాటిని సహించటం ప్రజాస్వామ్య లక్షణంగదా.

భారత ప్రజాస్వామ్యం

మన విదేశాంగ విధానమే నీతివంతమైనదనుకోటం, బాన్డుంగ్ అంటిపెట్టుకొని వుండటంవలన ఆత్మహత్యా సదృశకర ఫలితాలు 1962 చైనా దురాక్రమణలో చూచాం. మనం సృష్టించుకున్న కృత్రిమ ప్రపంచాన్నుండి ఒక్కసారి కుదించివేసిందా సంఘటన. (జవహర్‌లాల్ నెహ్రూయీ మాటల్ని రాష్ట్రీయ సమాచారమంత్రుల సమావేశంలో 1962 అక్టోబరు 25న అన్నారు) కాని ఈ సంఘటన మనకు కేవలం చురకగానే అనిపించింది. తక్షణమే పాశ్చాత్యులు సహాయంచేయటంవలన భారత దేశాన్ని ఎదుర్కొంటున్న అసలు సమస్య అశ్రద్ధచేయబడింది. చైనా సైనిక శక్తి దురాక్రమణతోడ్డేళాలు

(మిగతా 6వ పేజీలో)

కోర్కెలు ఫలించేవరకు సమ్మె కొనసాగించాలని మైనింగ్ విద్యార్థుల నిర్ణయం

కొత్తగూడెం, ఫిబ్రవరి 2 (పి.టి.ఐ)

కొత్తగూడెంలోని ప్రభుత్వమైనింగ్ ఇన్స్టిట్యూట్‌లోని 72మంది విద్యార్థులు గత 15రోజులుగా సమ్మెచేస్తున్నారు. తమకోర్కెలు అన్నీ ఫలించేవరకు సమ్మె కొనసాగించడానికి వారు నిశ్చయించారు. విద్యార్థులు, కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖకు సమర్పించిన మెమొరాండంలో ఉన్నత విద్యాసౌకర్యాలు కల్పించవలసినదని చివర ఉద్యోగాలకు బేసిక్ వేతనం 250రూపాయలు ఏర్పాటుచేయాలని డిప్లమా కోర్సు పార్టికల్ పొందేవారికి స్టయిపండు యివ్వే నందరూపాయల మొత్తాన్ని రెండువందలకు పెంచాలని కోరారు.

సల్లగొండ ఆస్పత్రిలో మందుల కొరత

ఆర్యా!

నల్లగొండలోగల ప్రభుత్వ ఆస్పత్రిలో బయటినుండి వచ్చే రోగులకు మందులు సరిగా దొరకటం లేదు. ప్రతి నిత్యం వీరు మందులకై ఆస్పత్రికి వచ్చి డాక్టర్లు ఇచ్చు మిక్చర్లను తీసుకొని వెళ్లిపోతూ ఉన్నారు. ఏలాంటి రోగికైనా మిక్చర్ తప్ప మరొకటి గతిలేదు. కారణం అడుగగా ప్రభుత్వవారు మందులు సరిగా సరఫరా చేయటంలేదని సమాధానమిస్తున్నారు కావున ప్రభుత్వంవారు దయచేసి నల్లగొండ ఆస్పత్రికి త్వరగా మందుల సరఫరాచేసి మందుల కొరతను తీర్చగలరని ప్రార్థిస్తున్నాము.

ఎం. మహేశ్వరాచారి
బి. కిషన్ రావు
నల్లగొండ

* * * *

విద్యుచ్ఛక్తి సరఫరాలో లోపాలు

ఆర్యా!

హాగర్ కర్నూల్‌లో విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా జరుగుటలేదు సినిమాల నిర్వహణలోను మెషినరీతో పనిచేసేవారికి చాలాఇబ్బంది కలుగుతూవున్నది. ప్రతిరోజు రాత్రిసమయములో ఒకగంటసైనా విద్యుచ్ఛక్తి సరఫరా ఆగిపోతూ ఉన్నది. అంతేగాక పగటివేళలో కూడా తరచుగా విద్యుచ్ఛక్తి సరఫరా నిలచిపోతున్నది. మేన్‌రోడ్‌లో విద్యుత్ దీపాలులేవు ఇతర బజారుల్లో ఉన్న విద్యుత్ దీపాలలో కొన్ని మాత్రమే వెలుగుతున్నాయి. కనుక విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని గ్రామపంచాయతీని కోరుతూఉన్నాను.

హాగర్ కర్నూల్: ఎస్ రామేశ్వర్

* * * *

సైదాబాద్ కాలనీలో వీధి దీపాలు అవసరం

ఆర్యా.

నగరంలోని సైదాబాద్ కాలనీలో వీధి దీపాలు లేనందువల్ల చాలా ఇబ్బందికలుగుతున్నది. ఈ కాలనీలో అర్ధరాత్రి వరకు వీధులలో రాకపోకలు జరుగుతుంటాయి. చీకటివల్ల జనం సైకిలు క్రింద పడడమో, ఏరాయికో కొట్టుకోవడమో జరిగి గాయపడుతుంటారు.

అంతేకాక జనం రెండవ ఆట సినిమా నుండి రాత్రి 1 గంటకు తిరిగివస్తారు. ఇకపోతే దొంగతనాలు మరీ ఎక్కువైనవి. ఏ వస్తువునైనా రెప్పపాటులో మాయంచేస్తున్నారు. రాత్రి వేళ దొంగతనాల సంఖ్య మరీ పెరుగుతున్నది. ఇవన్నీ ప్రభుత్వాధికారులు గమనించవలసినవిషయములు. కావున ప్రభుత్వాధికారులు దయచేసి త్వరలో సైదాబాద

వాణిజ్యభూమి

బొంబాయిమార్కెట్‌లో వెండి ధర విపరీతంగా పెరుగుదల

బొంబాయి ఫిబ్రవరి 2

బొంబాయి మార్కెట్‌లో గత రెండురోజులలోనూ ఎప్పుడూ లేనంతగా కిలోగ్రాము వెండి ధర ఒక్కసారిగా 42 రూపాయిలు పెరగడంతో నేడు వెండి ధర కిలోగ్రాముకు 406 రూపాయలకు పెరిగింది.

గతసంవత్సరం ఫిబ్రవరి నెలలో వెండి (రెడీ) ధర కిలోగ్రాముకు 272 రూపాయిలుండగా ఇప్పుడు ఆ ధరపై 132 రూపాయిలు పెరిగిందన్నమాట.

మార్కెట్‌లోకి వెండి సరఫరా కొరతగా ఉండడం, అక్రమంగా ఎగుమతి అవుతుండడం, వచ్చే వెళ్ళిము పూర్తులకై కొనపాగుతున్న కొనుగోలు కారణంగానూ వెండి ధర ఈ విధంగా పెరుగుదల చూపడానికి కారణమని వెండి వర్తకులు భావిస్తున్నారు.

మిల్లులు ప్రత్తిని కొనుగోలు చేయాలని ఫెడరేషన్ సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

ఈ మధ్య ఒక్కసారిగా ధరలు పడిపోయిన దృష్ట్యా మిల్లులు ప్రత్తిని కొనుగోలు చేయాలని ఇండియన్ కాటన్ మిల్స్ ఫెడరేషన్ సలహా ఇచ్చినట్లు నేడు విశ్వసనీయంగా తెలియవచ్చింది. బెంగాలీ దేశీతో సహా మరి కొన్ని రకాలకు ప్రభుత్వ బాండ్ల కార్పొరేషన్ కూడా కొనుగోలు చేయగలదని తెలుస్తున్నది.

యూనిట్ రేటు

బొంబాయి, ఫిబ్రవరి 2

నేటి రోజున (ఫిబ్రవరి 3వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు:

అమ్మకపుధర 10-15.

తిరిగి కొనుగోలుధర 10-00.

హైదరాబాదుస్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు, ఫిబ్రవరి 2

ఈ వారంలో నేటికి మూడవ రోజు నేడుకూడా హైదరాబాద్ స్టాక్ మార్కెట్‌లో ధోరణి మందకొడిగా ఉండి వ్యాపారంపై ఉరగలేదు.

ముగింపుధరలు (ఫిబ్రవరి 2)

తర్వాతి వారం జాబితా:-

చెక్ స్టయిల్స్:-ఆజమ్‌జాహి 44-00 డి.సి.ఆర్. 72-50, ఎమ్.ఎస్.కె. 1-87. ఫీర్ నిల్క్ 4-87. ఉస్మాన్ సాహి 44-00. మార్యలక్ష్మి 10-00. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, పెన్‌గన్ చెక్‌స్టయిల్స్ 100-00. తెలంగాణా స్పిన్నింగ్ 10-00. విజయ స్పిన్నింగ్ 6-00 ఆంధ్రాకాటన్ 50-00

పేపర్స్:- పర్చూర్ పేపర్ 11-00.

సుగర్స్:- నిజామ్‌సుగర్ 58-40.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్ న్యూటికల్స్ 15-00; కెమికల్ ఫెర్టిలైజర్స్ 7-50; బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40; కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12; హిందుస్తాన్ పోలిమర్స్ 100-00 హిందుస్తాన్ పోలిమర్స్ కొంతభాగం చెల్లించినది. 50,00

మిశ్రమ జాబితా:-

సింగరేణి కాలరీస్ 8-40; వజీర్ సుల్తాన్ టొబాకో 32-25; తుంగభద్రా ఇండస్ట్రీస్ 10-00. రోలర్ ఫ్లోర్ 5-75; ఆస్బెస్టాస్ సిమెంట్ 37-00; పోటాకిస్ 12-00 వన్యమ్ సిమెంట్ 100-00 ఇండియన్ డెటోనేటర్స్ 100-00 ఇండియన్ డెటోనేటర్స్ కొంతభాగం చెల్లించినది. 50-00 ఆటోపిన్ లిమ్‌టెడ్. 40-00

ఇంజనీరింగ్స్:- అల్విన్ మెటల్ 10-25 హైదరాబాదు కనస్ట్రక్షన్ 20-00 హైదరాబాదు కనస్ట్రక్షన్ కొంతభాగం చెల్లించినది 7-50 మోపెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రా టాండ్రి 10-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00. 4 1/2 శాతం (1974) 88-00. 4 1/4 శాతం (1970) 88-00 (1972) 88-00 4 శాతం (1967 94-00 (1968) 94-00 (1969) 92-00, (1971) 86-00. 5 1/2 శాతం (1977) 93-00. హైదరాబాద్ స్టేట్ రుణాలు 4 శాతం 1967) 97-00 (1968) 97-00. విద్యుచ్ఛక్తి బాండ్లు (ఆంధ్రప్రదేశ్) 4 1/4 శాతం (1970) 92-00. 4 3/4 శాతం (1975) 94-00. 5 శాతం (1976) 93-00.

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

ప్రిఫరెన్స్ షేర్లు:- నిజామ్ సుగర్ 5 శాతం 18-75. నిజామ్ సుగర్ 4 శాతం 15-00

అమ్మకానికి కలదు

25 హార్స్ ఆటోమేటిక్ పిస్టలు చెకోస్లొవేకియాలో నిర్మించినది.

శ్రీ కపాడియా

84615 సు

ఉదయం 8 నుండి సాయంకాలం 5 గంటలలోగా సంప్రదించండి.

(12 RA)

వచ్చేనెల 24 నుండి విశాఖ పట్టణంలో ఏ.పి.టి.యు.సి సభలు

హైదరాబాద్ ఫిబ్రవరి 2

ఏ.పి.టి.యు.సి మహాసభలు వచ్చే నెల 24వ తేదీనుండి 27వ తేదీవరకు విశాఖ పట్టణంలో జరుగుతాయని ఏ.పి.టి.యు.సి కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి వెల్లడించారు.

గత సోమవారంనాడు ఇక్కడి జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పైవిషయం వెల్లడించారు.

ఈ మహాసభలో కార్మికుల సమస్యలను గురించి, నాగ్లవ ప్రణాళికగురించి చర్చించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి మధ్వాశ్రమ సందర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (పి.టి.ఐ)

నంజన్‌గూడ్‌లోని మధ్వాచార్యపీఠం శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపతులు శ్రీ సుజయీంద్ర తీర్థస్వామి వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ్ నాయక్ గత ఆదివారంనాడు ఇక్కడ రామ్‌బాగ్‌లో దర్శనం చేసుకొన్నారు. స్వామీజీ గత కొలది రోజులుగా నగరంలో వుంటున్నారు. ఆయన మరికొన్ని రోజులు ఇక్కడ గడుపుతారని తెలుస్తున్నది.

9 భారతీయ భాషలలో సోవియట్ గ్రంథాల ప్రచురణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 యు.ఎన్.ఐ

సోవియట్ యూనియన్‌లోని ఒక ప్రముఖ గ్రంథప్రచురణ సంస్థ ప్రోగ్రెస్ ఈవిడాది 9 భారతీయ భాషలలో సోవియట్ గ్రంథాలను ప్రచురించనున్నట్టు సోవియట్ రాయబారి కార్యాలయం నుండి ఒకప్రకటన వెలువడింది.

నిరుడు ఈ సంస్థ హిందీ, ఉర్దూ, బెంగాలీ, తమిళం, మరాఠీ, తెలుగులో సోవియట్ అనువాద గ్రంథాలను ప్రచురించింది.

ఈసారి, మలయాళం, గుజరాతీ పంజాబీ భాషలలోకూడ అనువాద గ్రంథాలను ప్రచురిస్తుంది.

మందిరాలకువిద్యుచ్ఛక్తి వాడకం నిర్బంధాలు వర్తించరాదు

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 2

స్థానిక విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు వారు శ్రీరామాలయం అధికారులకు విద్యుచ్ఛక్తిని పరిమితంగా వాడవలసిందిగా తెలియచేస్తూ యిచ్చిన నోటీసును పురస్కరించుకొని, స్థానిక ప్రజలు, యాత్రికులు, భక్తులు తమ నిరసనను తెలియజేస్తున్నారు.

ఇట్టి నిర్బంధం నుండి మత సంబంధమయిన సంస్థలను, అనగా దేవాలయాలు, చర్చులు, మసీదులు, యిట్టి పూజా స్థలాలను, మినహాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

రామచంద్రాపురంలో హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ భవనాలకు శంకుస్థాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 2

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ ప్రాజెక్టు అవరణలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి స్వంత భవనాలకు బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీ పి. సీతాపతిరావు నేడు శంకుస్థాపన చేశారు. ఎలక్ట్రికల్స్ ప్రాజెక్టు ఆఫీసర్ అడ్మిన్ స్ట్రేటర్ శ్రీ కరియప్ప ఇతర ఉన్నతాధికారులు కూడా శంకుస్థాపనోత్సవానికి హాజరైనారు.

పెబ్బస్తా	180-00	190-00
అముదాలు	100-00	105-00
ప్రత్తిగింజలు	64-00	65-00
పెద్దకందిపప్పు	108-00	111-00
చిన్నకందిపప్పు	99-00	101-00
మినప పప్పు	102-00	104-00
పెసరపప్పు	118-00	120-00
సిరిపెసరపప్పు	75-00	85-00
ధనియాలు	200-00	250-00
చింతపండు	120-00	125-00
నూనె (10కిలో)లు	84-00	

బొంబాయి మార్కెట్

బుధవారం, 2-2-1966

వెండి రెడి		405-00
లవంగాలు		890-00
పుదీన		91-00
పాదరసం		8400
కర్పూరం		27-00
మిరియాలు		209-00
కొబ్బరి నూనె		61-50
నూనెగింజలు రెడి		
వేరుసెనగ పెద్దవి		78-50
నిజాం		80-50
కోరమాండల్ రెడి		88-00
అవిసె చిన్నవి		62-00
అవిసె పెద్దవి రెడి		84-50
అవిసెనూనె రెడి		88 90
అముదాలు మద్రాసు		49-75
అముదాలు పెద్దవి		48-75
వేరుసెనగ నూనె		88-90
కముదం (మొదటి)		24-00
ఆముదం (రెండవ)		22-00

కాశ్మీర్ విషయంలో బ్రిటన్ మధ్యవర్తిత్వానికి అవకాశం లేదు

కామన్స్ సభలో విల్సన్ ప్రకటన: హీత్ విమర్శ

లండన్, ఫిబ్రవరి 2 రాయిటర్

కాశ్మీర్ వివాద సందర్భంలో ఇండియా పాకిస్తాన్‌లలో ఏ ఒక్క దేశాన్ని బ్రిటన్ సమర్థించక పోయినప్పటికి, అట్టి దేశం బ్రిటన్‌ను శత్రువుగా పరిగణిస్తుంది. అందువల్లనే బ్రిటన్ ఈ సందర్భంలో మధ్యవర్తిత్వం వహించడం సాధ్యంకాదని ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్నటి రోజున చెప్పారు.

కామన్స్ సభలో కన్సర్వేటివ్ పక్ష నాయకుడు ఎడ్వర్డ్ హీత్ చేసిన విమర్శకు, బ్రిటిష్ ప్రధాని పైసమాధానం ఇచ్చారు.

ఇండియా-పాకిస్తాన్ పోరాటం జరుగుతున్న కాలంలో బ్రిటిష్ ప్రధాని చేసిన ఒక ప్రకటన ఫలితాంశంగా బ్రిటన్-ఇండియా సంబంధాలు విషమించాయని, అందువల్ల విల్సన్‌గాని లేక బ్రిటిష్ ప్రభుత్వంగాని మధ్యవర్తిత్వం వహించే అవకాశం లేకుండా పోయిందని ఆయన చెప్పారు.

బ్రిటన్ ఇండియా దేశాల మధ్య సుహృద్భావ సంబంధాలు పునరుద్ధరించడానికి ప్రధాని, బ్రిటిష్ ప్రభుత్వం కూడా శక్తివంచన లేకుండా కృషిచేయాలని ఆయన వక్కాణించారు "ఉభయ దేశాలమధ్య సుహృద్భావ సంబంధాలు పెంపొందించడం అవసరమని మేము గుర్తిస్తున్నాము. కాని మీ ప్రకటనలో చెల్లడించిన కారణం అంగీకార యోగ్యమైంది కాదని" ప్రధాని పేర్కొంటూ మొదట తెలిపిన అంశాన్ని పునరుద్ఘాటించారు.

నంబూద్రిపాద్‌ను విడుదలచేయాలని కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (పి.టి.ఐ)

నిన్న అరెస్టుచేసిన శ్రీ నంబూద్రిపాద్‌ను శ్రీ శీకాంతన్ నాయర్‌ను, కేరళలో ఆహార ఆందోళన సందర్భంగా అరెస్టుచేసిన ఇతర వ్యక్తులను వెంటనే విడుదలచేసి, కేరళలో రేషన్ కోత పెంచాలని కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి నేడు కోరారు.

కేరళలోని ఆందోళనను సమర్థిస్తూ పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గం నేడొక ప్రకటన జారీచేసినది.

నంబూద్రిపాద్ అరెస్టుపై రాజశేఖరరెడ్డి విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 2

అఖిలభారత కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ అరెస్టును విమర్శిస్తూ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర నిమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడొక ప్రకటన చేసారు.

నిజామాబాదు ఎగ్జిబిషన్ 15న ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (యు.ఎన్.ఐ)

నిజామాబాద్‌లో ఎగ్జిబిషన్ ఈ నెల 15న ప్రారంభమవుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి దీనికి ప్రారంభోత్సవం చేస్తారు. హైదరాబాదు ఎగ్జిబిషన్ సొసైటీలో బాలాభాగం నిజామాబాద్‌కు తరలించడం జరుగుతుందని ఎగ్జిబిషన్ నిర్వాహకులలో ఒకరైన డాక్టర్ కె. వి. రెడ్డి ఎం. ఎల్. ఏ. తెలియచేశారు. నిజామాబాద్ ఎగ్జిబిషన్‌లో చక్కెర పరిశ్రమ, చెరకు వ్యవసాయం మొదలైన విప్రత్యేక ఆకర్షణలుగా వుంటాయని ఆయన అన్నారు.

మహబూబ్‌నగర్‌లో శృంగేరి పీఠాధిపతికి అఖండ స్వాగతం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 2

శ్రీ శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు క్రిందటివారం మహబూబ్‌నగర్‌కు విచ్చేసిన సందర్భంలో, స్థానిక జిల్లాకలెక్టరు శ్రీ ఎన్. ఎస్. ఆచంట, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె.కె రెడ్డి, లోక్‌సభ సభ్యుడు శ్రీ పి. హనుమంతరావు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సిద్దిలింగప్ప పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ సత్యారంగయ్య జిల్లాసెషన్స్‌జడ్జి శ్రీ శ్రీరామమూర్తి, వారికి పూర్ణకుంభంతో స్వాగతం చెప్పారు. అటుతరువాత పురమందిరంలో శ్రీ శంకరాచార్యులవారికి పౌరసన్మానం జరిగింది. జిల్లా సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ సురభి శర్మ పరిచయవాక్యములతో సంస్థ దాయానుగుణంగా కార్యక్రమం ప్రారంభించారు.

జగద్గురు సందర్శనార్థం దాదాపు 10వేలమంది ప్రజలు వచ్చారు. జనవరి 26 నుండి మూడురోజులవరకు శారదా పీఠాధిపతులు భక్తులకు దర్శనం యిచ్చి భక్తి, జ్ఞాన, వైరాగ్య సందేశములతో పాటు, తీర్థప్రసాదములు ఇచ్చారు.

శ్రీ శారదా పీఠాధిపతి క్రిందటి నెల 28 వ తేదీ ఉదయం ఇక్కడ నుండి బయలుదేరి జడ్చర్ల, పాలెం, నాగర్‌కర్నూలు, అచ్చంపేట గ్రామాలమీదుగా వేలాది ప్రజల స్వాగతం, పాదపూజలు స్వీకరిస్తూ బాటిరాత్రి సమరివారంగా శ్రీశైల క్షేత్రం చేరి దేవస్థానంవారి పూర్ణకుంభ స్వాగత సత్కారాలు అందుకొన్నారు.

మలకపేట స్టేషన్ సమీపంలో హరికథా పురాణ కార్యక్రమాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 2

ఫిబ్రవరి 6వ తేదీనుండి 10వ తేదీ వరకు మలకపేట స్టేషన్ సమీపంలో హరికథా పురాణ భజన కార్యక్రమాలు జరుగుతాయి.

కేంద్రప్రభుత్వవైఖరిపై పి.యస్.పి. విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (యు.ఎన్.ఐ)

కేరళ ప్రజల దుర్భర పరిస్థితిపట్ల కేంద్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్నదని ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసిన్ నేడొక ప్రకటనలో విమర్శించారు.

వ్యవసాయ - పరిశ్రమల కార్పొరేషన్ ఏర్పాటు

రాజమండ్రి, ఫిబ్రవరి 2 (పి.టి.ఐ.)

కోటి రూపాయల పెట్టుబడితో వ్యవసాయ-పారిశ్రామిక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినదనీ, కేంద్రంనుండి అనుమతి రావలసి ఉన్నదనీ రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

తూర్పు గోదావరి జిల్లాలకు పరిశ్రమల సంఘం సమర్పించిన విజ్ఞాపనపత్రానికి సమాధానమిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

రొడీషియా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి యత్నం

బాలిస్బరీ ఫిబ్రవరి 2 రాయిటర్

రొడీషియాలో ప్రస్తుతప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రస్తుతప్రయత్నాలు జరుగుతున్నవని శాంతిభద్రతల మంత్రి డెస్మండ్ లార్డ్‌నర్ బర్క్ నేడు తెలియజేసారు. పెడదోవపట్టిన కొందరు వ్యక్తులు పోటి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారని ఆయన పార్లమెంటులో చెప్పారు ఈ కుట్రలు ప్రభుత్వం సాగనివ్వదనీ తీవ్ర చర్యలు గైకొనగలమనీ ఆయన ప్రకటించారు.

బస్సు రిజాను ఢీకొని ఇద్దరికి గాయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (పిటిఐ)

నేటి తెల్లవారు జామున ఉస్మాన్ గంజ్ ప్రాంతంలో ఒక ఆర్.టి.సి. బస్సు సైకిల్ రిజాను ఢీకొనగా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగాగాయపడ్డారు.

చార్మినార్ నుండి వస్తున్న ఆ బస్సు రిజాను ఢీకొని కాలి కాట పైకి ఎక్కిదుకాణానికి గుద్దుకున్నది.

జంటనగరాలలో నేటి ఉదయం దట్టంగా లక్కపొగ వ్యాపించి ఉన్నందున కొద్ది దూరంలో ఉన్న వస్తువులు కూడా కనపడడం కష్టమైనది.

కరువుభత్యం సమస్య

(1 వ పేజీ తరువాయి)

మరికొన్ని రాష్ట్రాల తరపున ఆర్థిక మంత్రులు పాల్గొన్నారు.

తమ సిబ్బంది వేతనాలు హెచ్చిస్తే ఇప్పటికే కుదించబడిన రాష్ట్ర ప్రణాళికలను మరింత కుదించవలసిరావడం తప్ప వేరుమార్గంలేదని పలురాష్ట్రాల ప్రతినిధులు నేటి సమావేశంలో వాదించారు

జీవన వ్యయం పెరగకుండా నిరోధించే నిమిత్తం శాశ్వతప్రాతిపదికపై చర్యలు గైకొనడం అవసరమని మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అన్నారు. అధికోత్పత్తి సాధించడం, ఇతోధికంగా వినియోగదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడం అవసరమని ఆయన సూచించారు.

ఇటీవలి కొన్ని వారాలలో ధరలు స్థాయి తగ్గినదనీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యం హెచ్చించితే ధరలు మళ్ళీ పెరగవచ్చనీ కొంతమంది వాదించారు.

అభివృద్ధి, రక్షణ కార్యక్రమాలవల్ల దేశ ఆర్థిక పరిస్థితే గడ్డుగా మారినందువల్ల కేంద్ర రాష్ట్రప్రభుత్వోద్యోగులతో సహా సమాజంలోని అన్ని వర్గాలవారు ఆ భారాన్ని భరించాలని కూడా నేటి సమావేశంలో కొంతమంది వాదించారు.

వేతనాల హెచ్చింపుతోపాటు ధరలు కూడా పెరుగుతూనాయని గణాంకవివరాలు తెలుపుతున్నది కాబట్టి ఉద్యోగులకు కరువుభత్యం హెచ్చించడం కంటె లాభకరమైన పద్ధతిని రూపొందించాలని ఈ సమావేశం అభిప్రాయపడింది. దీనివల్ల సమాజంలోని ఇతర వర్గాలపై కూడా అదనపు భారం పడదని సమావేశం భావించింది.

మైసూర్, మద్రాస్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రులు, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ఆర్థిక మంత్రులు ఈసమావేశానికి హాజరైనారు.

కేంద్ర హోమ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రణాళికామంత్రి శ్రీ అశోక్ మెహతా కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

బ్రహ్మానందరెడ్డి సూచన

ఉద్యోగుల వేతనాల విషయంలో చేశానికంటికి ఒకేపద్ధతిని రూపొందించే విషయాన్ని గురించి జీవనవ్యయం పెరుగుదలవల్ల ఉత్పన్నమయే సమస్యను శాశ్వత ప్రాతిపదికపై పరిష్కరించే మార్గాన్ని రూపొందించే విషయాన్ని గురించి కేంద్రం పరిశీలించాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో పోల్చిచూస్తే తమ ప్రభుత్వోద్యోగుల జీతాలు హెచ్చించే విషయంలో ఆంధ్రా పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర మొదలైన ప్రభుత్వాల పరిస్థితి అసౌకర్యంగా పరిణమించినదని ఆయన అన్నారు. నాలుగవ ఫైవాన్స్ కమిషన్ సిఫార్సులలోని కొన్నిటివల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ఆదాయాలలో రాష్ట్రాలకు వాటాలను నిర్ణయించడానికిగాను రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది వేతనాల క్రింద 1965 జూన్ 30 వ తేదీనాటికి అవుతున్న ఖర్చు వివరాలనే గణనలోకి తీసుకోవాలని కమిషన్ నిర్ణయించింది. తమ ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం రేటును కేంద్ర ప్రభుత్వ సిబ్బంది భత్యం స్థాయికి తీసుకురాలేకపోయిన ఆంధ్రప్రదేశ్‌వంటి వాటికి ఇది అసౌకర్యంగా పరిణమించినదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రులకు కేంద్ర ఆహార మంత్రి లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (యు.ఎన్.ఐ)

ఆహారధాన్యాల పొదుపు పాడకానికి గాను కేంద్రం ఉద్యమాన్ని ప్రోత్సహించవలసిందిగా ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రాష్ట్రాలకూ ముఖ్యమంత్రులకూ లిఖితపూర్వక లేఖలలో విజ్ఞప్తి చేశారు. దుబారాను నివారించాలని ఉత్పత్తిని పెంచాలని ఆయన కోరారు.

ఆర్థికాభివృద్ధి, విద్యా విధానాలసమన్వయం

డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2

విద్యా విధానానికి ఆర్థికాభివృద్ధికి మధ్య సమన్వయం ఉండటం అవసరమని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ వి.కె.ఆర్.వి రావు నేడుఇక్కడ సూచించారు.

మన దేశంలో విద్యాసాహిత్య ప్రధానమైనదిగా ఉన్నదని, ఇది బ్రిటిష్‌వారు వదలి వెళిన సాంప్రదాయమని మన విద్యా విధానాన్ని అభివృద్ధి ప్రధానమైనదిగా మార్పు చేసుకోవాలనీఆయన అన్నారు.

విద్యామందిర ప్రారంభోత్సవ సందర్భంలో ఆంధ్రమహిళా సభ ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షతవహిస్తూ డాక్టర్ రావు పై విధంగా అన్నారు

ఆంధ్ర మహిళాసభ కార్యకలాపాలను డాక్టర్ రావు ప్రశంసించారు. మహిళా సభను మహత్తరమైన సంస్థగా ఆయన అభివర్ణించారు ఇటువంటి సంస్థలవల్ల అభివృద్ధి కృషి సులభతరమౌతుందని ఆయన అన్నారు. మహిళా సభవారి కార్యకలాపాలు జిల్లాలకు గ్రామాలకు కూడా వ్యాపించాలని ఆయన కాంక్ష వ్యక్తపరిచారు.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి మాదిరాన్ని ప్రారంభించారు.

తాను రచించిన "అంతరాళ కళ్యాణం", అనే గ్రంథాన్ని మరో పద్య కావ్యాన్ని శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌కు అంకితం ఇవ్వదలచినట్టు శ్రీ కృష్ణశాస్త్రి ప్రకటించారు.

(శ్రీ కృష్ణశాస్త్రిగారి ప్రసంగాన్ని శ్రీ శశాంక చదివారు.)

మహిళా సభ విద్యా విషయాల సలహా సంఘం అధ్యక్షులైన ఆచార్య వెంకట రంగయ్య ప్రసంగిస్తూ మహిళలకోసం సమగ్ర విద్యా కార్యక్రమాన్ని రూపొందించిన మహిళాసభ కృషిని అభినందించారు. హైదరాబాదులోనూ, ఇతర పట్టణాలలోనూ మహిళల పాలిటెక్నిక్‌ను నెలకొల్పాలనిఆయన అన్నారు

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సభ్యులకు స్వాగతం చెప్పారు. మహిళాసభ మహబూబ్‌నగర్ శాఖను ఫిబ్రవరి 6న ప్రారంభించనున్నట్టు ఆమె ఈ సందర్భంలో వెల్లడించారు.

శ్రీమతి లీలా గౌరి కాబోయే సందేశాలను చదివారు శ్రీమతి కె సుగుణమణి వందన సమర్పణ చేసారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ సి.డి దేశ్‌ముఖ్ నగర ప్రముఖులు పలువురు ప్రారంభోత్సవ సభకు వచ్చారు.

ఆహార ధాన్యాలు చెడిపోకుండా చూడడానికి ఉద్యమం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2

ఆహార ధాన్యాలను శాస్త్రీయ పద్ధతులలో నిలవచేసి అదినష్టమైపోకుండా చూడవలసిన అవసరాన్ని గురించి రైతులకూ వ్యాపారులకూ ప్రబోధించేందుకు భారత ప్రభుత్వం "ఆహార ధాన్యాల పరిరక్షణోద్యమా"న్ని ప్రారంభించింది వివిధ పాఠశాలల్ద్వారా యీ విషయమై ప్రచారం సాగించడం దేశంలో వివిధ ప్రాంతాలలోని గోదాములూ, గిడ్డంగులలోకి మిని వాతావరణ మైక్రో ఫిస్టాక్సిన్ వంటి రసాయనికాలను వాడుకచేసి క్రిమినివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

పురుగులూ ఎలుకల మూలంగా ఆహార ధాన్యాలు నష్టమైపోతున్నాయని, దేశంలో ప్రస్తుతం ఆహార పరిస్థితి క్లిష్టంగా వున్నదని. ఆహార ధాన్యాలు నష్టమైపోకుండా చూడడం మన తక్షణ కర్తవ్యమనీ అందుకై ఆహార ధాన్యాల పరిరక్షణోద్యమాన్ని నిర్వహించాలనీ సూచిస్తూ, కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం యితరాల రాష్ట్రాల ముఖ్య మంత్రులకు ఒక లేఖ వ్రాశారు.

ఈనెల 6న కేరళ కొత్త గవర్నర్ పదవీ స్వీకారం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 పి టి ఐ

కేరళ గవర్నర్‌గా ఈనెల 6వ తేదీన పదవీస్వీకారం చేస్తారు.

మైసూరు సాంస్కృతిక బృందం నగరానికిరాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2

మైసూరు 35 మంది కళాకారులతో కూడిన మైసూరు రాష్ట్ర సాంస్కృతిక బృందం నేడిక్కడకు వచ్చినది. ఈ బృందం నేటినుండి రాష్ట్రంలో 7 ప్రదర్శనలను ఇస్తుంది

రవీంద్ర భారతిలో నేడు రేపు, వైఎం సిబ్బందికి ప్రత్యేక ప్రదర్శనల నిస్తారు. వాలుగవ తేదీన జరిగే ప్రదర్శనానికి ప్రవేశ రుసుం ఒక రూపాయి చెల్లించిన వారందరూ హాజరు కావచ్చును మహబూబ్‌నగర్ లో 8వ తేదీనగుంటూరులో 10వ తేదీ ప్రదర్శనలను ఏర్పాటు చేసారు. 12వ తేదీ తిరుపతి ప్రదర్శనంతో ఆంధ్ర పర్యటన పూర్తవుతుంది

టివియస్ రిట్రెడింగ్ వైశిష్ట్యానికి నిదర్శనము

ఇది టివియస్ రిట్రేడ్ చేసిన టైరు 56,394 మైళ్ళు వచ్చింది ఇంకా పనిచేస్తుంది*



రికార్డు	
మొట్ట మొదట క్రొత్తదైన-	36,987 మైళ్ళు
తొలిసారి టివియస్ రిట్రేడ్-	41,073 మైళ్ళు
రెండోసారి టివియస్ రిట్రేడ్	15,321 మైళ్ళు, అంటా 10,000 మైళ్ళుకూడా వస్తుంది.

ఇది రెండవ రిట్రెడ్ మీదున్నది. మరొకసారి కూడా రిట్రెడ్ చేయవచ్చు. టివియస్ రిట్రెడింగ్‌లో ఇబ్బందంటి అపాదాలు మైన మన్నిక సామాన్యం. శాస్త్రీయంగా, శ్రద్ధగా, జాగరూకతతో రిట్రెడింగ్ చేయడంవల్లనే ఇది సాధ్యమయింది.

ఇదే మేము ఇక్కడ చేసేది:

1. పైభాగ తుత్రవరచి, గాజు ఇంకులు, మేకులు, రాళ్ళు మొదలగు బాహ్య పదార్థాలను తొలగించి. లోపలి దెబ్బతిన్న భాగాలను జాగ్రత్తగా తీసివేసేము. మేలిరకం రిట్రెడింగ్‌కి సిద్ధం చేస్తాము. 2. అవసరమైనచోట కొత్త స్టైలను చేర్చి కేసింగులను దృఢపరుస్తాము. 3. రిట్రెడింగుకు ఉపయోగించే మిక్కిలి దళసరి కామెల్‌బాక్ రబ్బరుతోని తిగురును కాపాడడానికి. ఎయిర్ కండిషన్డ్ గదులలో తుత్రవరచి తీసిన రబ్బరు అది.

టివియస్ రిట్రెడ్ పైభాగ మొత్తముమీద చాలా మైళ్ళు వస్తుంది. మీరు పెట్టించే ఒక్కొక్క రూపాయికి మీకు ఎక్కువ మైళ్ళు గిట

ఐదేళ్లలో దేశంలో తొలి యుద్ధ నౌక నిర్మాణం

వైస్ అడ్మిరల్ బి. యస్. సోమన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (యు. యన్. ఐ) 1970 సంవత్సరం నాటికి దేశంలో మొదటి యుద్ధ నౌక నిర్మించబడుతుందని నౌకా దళాధిపతి వైస్ అడ్మిరల్ బి. యస్. సోమన్ నిన్న వెల్లడించారు.

శ్రీ బి. యస్. సోమన్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పై విధంగా ప్రకటించారు.

ఈ యుద్ధ నౌకను మెజగాన్ డాక్ లో నిర్మిస్తారని ఆయన చెప్పారు.

మన దేశానికి అవసరమయిన నౌకలను మన దేశంలో నిర్మించుకోడం ఎంతో ముఖ్యమనీ, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు గైకొంటున్నామని శ్రీ బి. యస్. సోమన్ చెప్పారు.

ప్రస్తుతం దేశంలో నిర్మిస్తున్న నౌకలకు అవసరమైన యంత్ర పరికరాలు దాదాపుగా విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నామనీ, ఈ యంత్ర పరికరాలనుకూడా దేశంలో ఉత్పత్తిచేయడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు.

తీరంపై స్థావరాల నిర్మాణంకంటె నౌకల నిర్మాణానికే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు.

చౌకధరలకు గ్రంథాల ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్ణయం

హైదరాబాద్ ఫిబ్రవరి 2

కిందటి వారం ఇక్కడ జరిగిన ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవర్గ సమావేశంలో ఈదిగువ నిర్ణయాలు గైకొన్నారు:

సాహిత్య అకాడమి, పారాడిక్ కావ్యప్రచురణ పథకంక్రింద ఇంకా పాలుగు కావ్యాలు. సరసమైన ధరలకు భారత-భాగవత గ్రంథాలు, పండితులు పేజీ పరిశోధన చేయించి ప్రకటించాలని నిర్ణయించారు. వసు చరిత్ర పారిజాతాపహరణం శాకుంతలీయమహాత్మ్యం ప్రద్యుమ్నం, డాక్టర్ సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ కాసీ ధర్మారావు, శ్రీ పట్నిశానందం, శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి సంపాదకత్వాన ప్రకటిస్తారు.

తెలుగుభాషలో ఎం ఏ డిగ్రీగానీ లేక ఉభయభాషా ప్రవీణ సర్టిఫికెట్ గాని పొందిన ఇద్దరుఅభ్యర్థులు సాహిత్య అకాడమీ తరపున మలయాళం ఉర్దూ భాషలు అధ్యయనం చేయడానికి ఒక సంవత్సరంపాటు వచ్చే విద్యాసంవత్సరం నుండి నెలకు ఒక్కొకరికి 250 రూపాయలు వంతున ఉపకార వేతనాలు ఇవ్వడం.

సాహిత్య అకాడమి చేపట్టవలసిన సాహిత్య, చారిత్రక పరిశోధనా కృషికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించడానికి జిల్లాల్లో కలెక్టర్లతోనూ, జాతీయ కళాశాలల్లో వెంకటావధాని శ్రీ గడియారం వెంకటరామకృష్ణ శర్మ, శ్రీ పిడిదపోలు వెంకటరావు, శ్రీ తిరుమల రామచంద్ర, డా॥ బి. రామరాజు ప్రభృతులు సభ్యులుగాగల ఉపసంఘం నియమించబడింది.

తెలుగుభాషతో సంబంధంగల అన్ని భాషలలోని పదాల శబ్దకోశం, 16వ శతాబ్దంనుండి తెలుగుసాహిత్య చరిత్ర సంపుటాలు, మొదలైన కార్యక్రమాలు కొనసాగించాలని కార్యవర్గం సంకల్పించింది.

ప్రాథమిక విద్య అభివృద్ధికి సత్వర చర్యలు అవసరం

డైరెక్టర్ రాజగోపాల్ సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 2

రాష్ట్ర విద్యాశాఖాధికారి శ్రీ ఎం. వి. రాజగోపాల్ ఇటీవల ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ప్రాథమిక విద్యాభివృద్ధికి సత్వరచర్యలు గైకొనవలసిన అవసరమెంతైనా వున్నదన్నారు. మాటికిమూరుమంది బాలురు (ముఖ్యంగా 6-11 మధ్యవయసుగల పిల్లలు) విధిగా పాఠశాలలకు వెళ్ళి ప్రాథమిక విద్యను అభ్యసించాలన్నారు. నిర్బంధ ప్రాథమికవిద్యాపథకం అమలు వల్ల కలిగే ప్రయోజనాలను గమనించవలసిందని శ్రీ రాజగోపాల్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో 40 వేల ప్రైమరీ స్కూళ్లు 2700 హైస్కూళ్లు 250 హాయర్ సెకండరీ స్కూళ్లు 160 కాలేజీలు వున్నాయని ఆయనఅన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ యం. వి రాజగోపాల్ బుధ్నంజిల్లాలో పర్యటిస్తూ ఇక్కడికి వచ్చారు. ఆయన భద్రాచలం పంచాయతీ సమితిలోని పాఠశాలలనుకూడ చూచారు. జిల్లా విద్యాశాఖాధికారి కుమారి ఆర్తీప జిల్లా పరిషత్తు డిప్యూటీచైర్మన్ జగన్నాథం పుష్పాలు వేసి స్వాగతం పలికారు. పాఠశాలలలోని పాఠశాలలద్వారా జరుగుతున్న కృషిని శ్రీ రాజగోపాల్ సంతృప్తిని ప్రకటిస్తూ ఈ స్కూళ్ళ అభివృద్ధికి కృషి జరుగవలసివున్నదన్నారు.

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.E. Editor: Gora Sastry.

తెలుగు భాషలో రెండు ఉత్తమ గ్రంథాలకు బహుమతులు

2 వేల రూపాయలు వంతున ఇవ్వదలచినట్లుఅకాడమి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 2

"తెలుగు భాషలో ఉత్తమ గ్రంథాలకు బహుమతులు" ఇవ్వ పథకంక్రింద 1966-67వ సంవత్సరానికి, దిగువ పేర్కొనిన రెండు విషయాలకు చెరి రెండు వేల రూపాయలు బహుమతులు ఇవ్వడానికి నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రకటన చేసింది.

తెలుగు సంస్థానములు, (విజయనగర సంస్థానం మినహా) జమీందారీలు-సాహిత్యపోషణ.

తెలుగుభాష, సాహిత్యంపై, ఉర్దూ సర్వియస్ భాషల ప్రభావం.

పోటీలో పాల్గొనదలచిన అభ్యర్థులు తమ ప్రబంధాలను 1966వ సంవత్సరం డిసెంబర్ 31 తేదీనాటికి పంపాలి.

పైన పేర్కొనిన రెండు విషయాలకు సంబంధించిన గ్రంథాలు స్వతంత్ర రచనలై, ఫూల్ స్కాప్ సైజులో దాదాపు 250 పేజీలకు మించకూడదు.

ప్రతి విషయాన్ని గురించి కానే గ్రంథం, రెండు లిఖితప్రతులు పంపాలి. ఈ సందర్భంలో సవైన వివరాలు తెలుకొనగోరేవారు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి కార్యాలయం, కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్ చిరునామాకు వ్రాయాలి.

జాతీయ మహానాయకుల విగ్రహాల ప్రతిష్ఠకు కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (యు.ఎన్.ఐ)

ఢిల్లీలో మహాత్మాగాంధీ, లోకమాన్యతిలక్, నేతాజీ, సుభాస్‌చంద్రబోస్ వంటి మహానాయకుల విగ్రహాలను ప్రతిష్ఠించడానికి ప్రభుత్వం సంకల్పించినది.

ఇతర నాయకుల విగ్రహాలను ఆయా నాయకులు దేశసేవ, ప్రజాసేవ చేసిన ప్రాంతాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించినది.

లాలా లజపతిరాయ్, స్వామి వివేకానంద, పండిత మదనమోహనమాలవ్యా, హకీమ్ అజ్మల్ ఖాన్, డాక్టర్ జవ్వారి స్వామి శ్రద్ధానంద ప్రభృతుల విగ్రహాలను కూడా ఢిల్లీలో ప్రతిష్ఠిస్తారు.

జెవ్రూ, రాజేంద్రప్రసాద్ విగ్రహాలను ప్రతిష్ఠించే విషయం పరిశీలనలో ఉన్నది.

ధార్వార్ జిల్లాలో వడగళ్ల వానవల్ల 11 మంది మృతి

హుబ్లి ఫిబ్రవరి 2 (పి టి.ఐ)

కిందటి ఆదివారంనాడు ధార్వార్ జిల్లాలోని పెక్కు గ్రామాలలో కురిసిన వడగళ్ళ వానవల్ల 11 మంది మృతి చెందారని ఇక్కడికి చేరిన అనధికార వార్తలవల్ల తెలుస్తూంది. కొన్నిగ్రామాలలో రాబిపైరు నష్టానికి గురియైది. పూర్తివివరాలు ఇంకా చేరలేదు.

థాయ్ రాజగురువుకు త్వరలో రాధాకృష్ణ విగ్రహాల బహూకరణ

లక్నో, ఫిబ్రవరి 2 (సా॥పె॥)

ప్రాచ్య సంస్కృతి పరిషత్ వజ్ఞాన థాయ్‌లాండ్ రాజగురువుకు రాధాకృష్ణుల పాలరాతి విగ్రహాలనుబహూకరిస్తారు. థాయ్‌లాండ్ రాజగురువు బ్రాహ్మణుడు.

ప్రాచ్య సంస్కృతి పరిషత్ కన్వీనర్ శ్రీ లల్లన్‌ప్రసాద్ వ్యాస్ ఈ విగ్రహాలకు వెంటనిమకొని శాంగ్ శాక్ వెడుతున్నారు.

శ్రీ లల్లన్‌ప్రసాద్ వ్యాస్ మరికొన్ని దూరప్రాచ్య దేశాలను సందర్శించి త్వరలో ఢిల్లీలో జరుగనున్న ప్రాచ్యదేశాల సాంస్కృతిక మహాసభను గురించి ఆదేశాలలో పండితులతోచర్చలు జరుపుతారు.

అధికోత్పత్తి సాధనకు యంత్రాల ద్వారా వ్యవసాయం

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు తిమ్మారెడ్డి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (పి.టి.ఐ)

దేశంలో వ్యవసాయోత్పత్తి పెరగాలంటే యంత్రాలతో సాగుచేయడం ఎంతో అవసరమని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి సూచించారు.

రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలోవిద్యాటయిన ఒక చర్చాగోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా మాటాడారు.

అధికారంలో ఉన్నవారు త్వరలోనే ఈ విషయంగ్రహించగలరని తాను ఆశిస్తున్నానని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. యంత్రాలతో సాగుచేసే దేశంలో పెకుమంది జీవనోపాధిని కోల్పోతారన్న వాదనను ఆయన ఖండించారు.

దినదినవృద్ధి చెందుతూఉన్న మన దేశంలో అనుదినం ఎన్నో కొత్తవృత్తులు ఉద్భవించడం సర్వసాధారణమనీ, ప్రజలకు తీవ్రనిరోధి లభించక పోవడమనే ప్రశ్నే ఉదయించదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ టి. వి. రెడ్డి ఈ చర్చాగోష్ఠికి అధ్యక్షత వహించారు.

డాక్టర్ హెచ్. వి. రత్నం సభికులకు స్వాగతం చెప్పారు.

సర్వంపేటలో గీతా సప్తాహం

సర్వంపేట, ఫిబ్రవరి 2

గత నెల 26వ తేదీనుండి ఇక్కడ గీతా సప్తాహం వైభవంగా జరుగుతున్నది. ఆధ్యాత్మికాభివృద్ధి ప్రముఖులు పండితగోపదేవ్ శాస్త్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

శ్రీ గోపదేవ్ శాస్త్రి నిత్యం సాయంసమయంలో గీతాప్రవచనం చేస్తున్నారు. ఉదయం పారాయణము జరుగుతున్నది.



బొంబాయి యూనివర్సిటి వైస్ ఛాన్సెలర్ ప్రపంచ ప్రసిద్ధ సంగీత విద్వాంసుడు అయిన డాక్టర్ ఆర్. వి. పాలెస్కర్ మెడికల్ సర్వీస్ మేనేజర్ డాక్టర్ ఆర్. జె. మోడి నుండి "హార్ లుపాండ్స్" తాలూకు నూతన శ్రవ్య దృశ్య పరికరాన్ని స్వీకరిస్తున్న దృశ్యం

జీవన ప్రమాణాలను పెంపొందించడమే ప్రభుత్వం లక్ష్యం

శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

ప్రజల జీవన వ్యయ ప్రమాణాన్ని పెంపొందించడమే ప్రభుత్వం ప్రధాన బాధ్యతని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు యిక్కడ అండమాన్, నికోబార్, అస్సాం, మణిపూర్ ఈశాన్యసరిహద్దు ప్రాంతం, నాగభూమి త్రిపురాలకు చెందిన కొండజాతినాయకుల సమావేశంలో ఉద్ఘాటించారు, అనేక సంవత్సరాలుగా దేశంలోని అనేక ప్రాంతాలలో విద్యా సౌకర్యాలూ, ఆర్థిక పురోభివృద్ధి సౌకర్యాలూ లోపంగా వున్నాయనీ, ప్రజలందరికీ ఆ సౌకర్యాలు యిప్పుడు కల్పించనున్నామనీ, కొండజాతి నాయకులందరూ ఈ విషయంలో ప్రముఖ పాత్ర వహించాలనీ శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు. భారతప్రభుత్వంవారికి సహాయం చేయగలదనీ, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలను కొండజాతి ప్రజలకు వివరించే బాధ్యతమాత్రం కొండజాతి నాయకులమీద వున్నదని కూడ ఆమె అన్నారు.

దేశ సమైక్యతను పరిరక్షించవల్సిన అవసరం యీనాడు ఎంతైనా వున్నదనీ, మన దేశంలో భిన్నమతాల వారూ, భిన్నభాషల వారూ వుండడం గర్వించదగ్గ విషయమనీ, అయితే ప్రజలలో సమైక్యతను కాపాడాలనీ, ఏటా కొండజాతి నాయకులను రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు ఢిల్లీకి ఆహ్వానించడం జరుగుతున్నదని కూడ ఆమె అన్నారు.

కొండజాతి నాయకులు ప్రధాన మంత్రికి విల్లును, అంబు మూ, పడవ యొక్క నమూనాను వారు ఆమెకు బహూకరించారు.

ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (యు.ఎన్.ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వాషింగ్టన్ పర్యటనపై తేదీ ఇంకా నిర్ణయం కాలేదని తెలుస్తున్నది.

ప్రధాన మంత్రి కార్యాలయాన్ని పునర్వ్యవస్థీకరించే విషయమై పరిశీలన జరుగుతున్నదనీ, ఈ విషయంలో ప్రధాని త్వరలోనే ఒక నిర్ణయాన్ని గైకొనగలరని అధికార వర్గాలవారు తెలియ జేసారు.

అరబ్ రిపబ్లిక్‌నుండి పదివేల టన్నుల బియ్యం సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (యుఎన్ఐ)

అరబ్ రిపబ్లిక్ మనదేశానికి అత్యవసరంగా పదివేల టన్నుల బియ్యాన్ని రవాణా చేసినది. అలెగ్జాండ్రియానుండి సరుకులో నౌకలు వైజాగ్‌రాయి కూడా మరోరెండు దఫాలలో ఈ నెల 16 వ తేదీలోగా అరబ్ రిపబ్లిక్ మరో 50వేల టన్నుల బియ్యం పంపిస్తుంది.

ఫిబ్రవరి 28 తేదీన కేంద్రబడ్జెట్ సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (యు.ఎన్.ఐ)

లోక్‌సభ పద్దు సమావేశాలలో బడ్జెట్ పై చర్చకు ఎరురోజులు కేటాయించారు.

ఫిబ్రవరి 28వ కేంద్ర బడ్జెట్ సమర్పణ జరుగుతుంది. ఫిబ్రవరి 15వ తేదీన రైల్వే బడ్జెట్ సమర్పణ జరుగుతుంది.

రాష్ట్రపతి ప్రసంగంతో ఫిబ్రవరి 14వ సమావేశాలు ప్రారంభమౌతాయి.

కతిహార్ సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పడం

కతిహార్, ఫిబ్రవరి 2 (యు.ఎన్.ఐ)

కతిహార్-సిలిగురి రైలుమార్గంలో సురజ్‌మల్, జంక్షన్ స్టేషన్ మధ్య ఒక గూడ్స్ ట్రైయిన్‌కు చెందిన 18 బోగీలు పట్టాలు తప్పినవి. రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది.

శ్రీ ముత్యాలరావు ఆరోగ్యం మెరుగు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (పి.టి.ఐ)

గత నెల 27వ ఇక్కడ వెల్లింగ్టన్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ చీఫ్ విప్ శ్రీ కె. వి. ముత్యాలరావు కోలుకొంటున్నారు.

సికిందరాబాద్‌లో చమురు కంపెనీల సిబ్బంది సమ్మె విరమణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్ ఫిబ్రవరి 2

1962వ సంవత్సరంలో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలుజరిపి 1966 సంవత్సరానికి బోనస్ చెల్లించవలసినదిగా కోరుతూ, ఎస్సో, బర్మాషెల్, కాల్టెక్స్ చమురు కంపెనీల ఉద్యోగులు తమ సమ్మెను నేడు విరమించారు.

లింగాలగ్రామంలోకక్షల కారణంగా ఒకరి హత్య

ముద్దాయిలకు కఠిన శిక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు ఫిబ్రవరి 2

జిల్లా సెషన్సుజడ్జి శ్రీ టి చంద్రశేఖరరెడ్డి, కోవెలకుంట్ల తాలూకా లింగాల గ్రామవాసులు జి. చిన్నసుబ్బారెడ్డి మరి పదుగురాళ్లు మందికి 1966వ సంవత్సరం ఫిబ్రవరి 11న ఆదే గ్రామస్థుడగు రేవాటి నాగిరెడ్డిని కనుగుడ్లు పీకి అంధుణ్ణిగాచేసి వేయాలనే ఉద్దేశ్యంతో పిత్తుకొనిపోయి చి. సాంబశివారెడ్డి అనే ముద్దాయి ఇంటిలో ఉంచి మారణాయుధాలు ఉపయోగించి చంపారనే నేరం క్రింద అయిదు సంవత్సరాల కఠిన శిక్ష విధించారు.

గ్రామంలోగల కక్షల మూలంగా ఈ రెండు పార్టీల మధ్య చాలా కాలంగా జరుగుచూ వచ్చిన క్రిమినల్ కేసుల మూలంగా ఈ పరిస్థితి ఏర్పడిందని తెలుస్తున్నది. పంచాయతీ ఎన్నికలలో ఈ రెండు పార్టీలు వేరు వేరు అభ్యర్థులను బలపరిచాయి.

ప్రాసిక్యూషన్ తరపున శ్రీ వి. భీమేశ్వరరెడ్డి, ముద్దాయిల తరపున శ్రీయుతులు పై. జాలిరెడ్డి, ఇ. అయ్యపురెడ్డి వాదించారు.

40 లక్షలు విలువచేసే వస్తువులు కస్టమ్స్ సిబ్బంది స్వాధీనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

గడచిన సంవత్సరం డిసెంబరు నెలలో కస్టమ్సు అధికారులు సుమారు 89 లక్షల 69 వేల రూపాయలు విలువగల వస్తువులను స్వాధీన పరచుకున్నారు. అంతకుముందు సంవత్సరంలో ఆదే నెలలో సుమారు 69 లక్షలరూపాయలు ఖరీదుచేసే వస్తువులను కస్టమ్సు అధికారులు స్మగ్లింగ్ పరచుకోడం జరిగింది.

సుమారు 6 లక్షల 20 వేల రూపాయలు ఖరీదుచేసే బంగారాన్ని కస్టమ్సు అధికారులు ఈ నెలలో స్వాధీనపరచుకున్నారు. అంతకుముందు సంవత్సరంలో ఆదే నెలలో కస్టమ్సు అధికారులు సుమారు 14 లక్షలరూపాయలు ఖరీదు చేసే బంగారం స్వాధీనపరచుకున్నారు.

17 కేసులలో న్యాయస్థానాలు తీర్పు నిచ్చాయి. నేరస్తులకు శిక్ష... జుల్మానా విధించబడింది.

1965వ సంవత్సరంలో కస్టమ్సు అధికారులు మొత్తం 3.006 కిలోగ్రాముల బంగారం స్వాధీనపరచుకున్నారు. ఇంతకన్నా ఎక్కువగా బంగారాన్ని ఇంతకుముందు స్వాధీనపరచుకోడం జరగలేదు. 1964 లో 2 426 కిలోగ్రాముల బంగారాన్ని స్వాధీనపరచుకున్నారు.

1965లో కస్టమ్సు అధికారులు స్వాధీనపరచుకున్న బంగారం, యితర వస్తువుల మొత్తంఖరీదు సుమారు రూ 4 68 లక్షలు. 1964లో స్వాధీన పరచుకున్న బంగారం, యితర వస్తువుల, మొత్తం విలువ సుమారు రూ. 3 85 లక్షలు వుంది.

గవర్నర్ ప్రకటన

(వి పేజీ తరువాయి)

నూతనమార్గాలకు విర్పడగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రీ ఆజీజ్ ప్రసాద్ జైన్ నేడుఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పై విధంగా ప్రకటించారు.

"శాంతి భద్రతలను పునరుద్ధరించడానికి కృషిచేస్తున్నాను. శాంతిని భగ్నం చేయడానికి ప్రయత్నించేవారిని తగువిధంగా శిక్షించడం జరుగుతుంది" అని శ్రీ జైన్ అన్నారు.

"ఈ దుర్మార్గులకు పూనుకున్నవారు తెర వెనుక ఉంటూ విద్యార్థులను రెచ్చగొడుతూ ఉండడం అత్యంత విచారకరం. ముందుకువచ్చి పరిణామాలను ఎదుర్కొనే ధైర్యం వారికి ఉండాలి" అని ఆయన అన్నారు.

ఆహార సమస్యపై జరిగిన ఆందోళన సందర్భంలో అరెస్టుచేసిన వారిని విడుదలచేసే మాటన ఏదైనా ఉన్నదా అన్న ప్రశ్నకుసమాధానమిస్తూ "వారిపై కేసు పెట్టడం జరుగుతుంది చట్టాన్ని కాపాడాన్ని దిక్కరించేవారు ఆతరువాత వచ్చే పరిణామాలనుకూడా ఎదుర్కోవలసి ఉంటుంది" అని శ్రీ అజీజ్ ప్రసాద్ జైన్ అన్నారు.

విద్యాసంక్షేమ చర్యలు ఇంకా కొనసాగుతూ ఉన్నందున విద్యాసంస్థలను మూసివేస్తారా అని ప్రశ్నించగా "ఈ విషయం జిల్లా కలెక్టర్ల నిర్ణయంపై ఆధారపడి ఉన్నది పరిస్థితులను బట్టి వారు అవసరమయిన చర్యలు తీసుకుంటారు" అని శ్రీ జైన్ సమాధానమిచ్చారు.

నంబూద్రిపాద్ అరెస్టుపై వ్యాఖ్యానించడానికి శ్రీ జైన్ నిరాకరించారు. "ఈ విషయం గురించి నేను ఏమీ చెప్పదలచుకోలేదు" అని ఆయన అన్నారు.

గవర్నర్‌గా తాను పదవిలో ఉన్నంత కాలం తనతో సంపూర్ణంగా సహకరించినందుకు శ్రీ జైన్ పత్రికాధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ జైన్ త్వరలో పదవీ విరమణ చేయనున్నారు.

నేడు ఉదయం త్రివేంద్రంలో రెండు ప్రాంతాలలో వేరువేరుమందుగా రాళ్లు విసిరిన సంఘటనలు జరిగినవి.

విద్యార్థులు నేడు ఉదయం పై కాంప్ ప్రాంతంలో ఒక పోలీస్ వాన్ పై రాళ్లు విసిరారనీ పాలిటెక్నిక్ విద్యార్థులు వాట్టియూర్‌కావు ప్రాంతంలో ఆర్ టి సి బస్సుల పైర్లను నష్టపరిచారనీ ఒక పోలీసు అధికారి తెలియజేశారు.

త్రివేంద్రంలో బస్సులపై రాళ్లు రువ్వుతూఉన్న విద్యార్థులపై పోలీసులు నేడు లాఠీలు ప్రయోగించారు.

వట్టియూర్‌కావు ప్రాంతంలో బస్సు పైర్లను నష్టపరుస్తూఉన్న విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీ ఛార్జి చేశారు.

పాలిటెక్నిక్ వద్ద పాఠశాలల వద్ద పికెటింగ్ చేస్తున్న విద్యార్థులను పోలీసులు అక్కడినుండి తొలగించారు.

మహాత్మాగాంధి కాలేజి, లా కాలేజి ఆయుర్వేద కాలేజి తదితర కళాశాలలు పాఠశాలల విద్యార్థులు నేడు తరగతులకు హాజరు కాలేదు.

సెక్రెటేరియెట్ వద్ద పికెటింగ్

కరెంటు మంత్రి కేరళ కాంగ్రెస్ పలుకోర్కు నేడు నిమేషాజ్ఞలను ధిక్కరించి సెక్రెటేరియెట్ కు దారులు పైపుల ఉన్న ద్వారాలవద్ద పికెటింగ్ జరిపారు.

కేంద్ర ఆహారశాఖామంత్రి మజ్రమ్మ న్యాం రాజీనామా చేయాలని, కేరళకు పెంటాలని నినాదాలు ప్రదర్శించారు. "వారిని అట్టలను చేతపట్టుకొని పికెటింగ్ చేశారు. పోలీసులు వారిని అక్కడినుండి తొలగించారు.

అట్టెప్పిలోని విద్యాసంస్థలన్నిటిని మూడు రోజులపాటు మూసివేయాలని అట్టెప్పీ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

పరిస్థితిని అదుపులో పెట్టడానికై హోంగార్డులను వనిలోకి రప్పించినట్టు నేడు అధికారికంగా ప్రకటించారు.

భారత విదేశాంగ విధానం

(2వ పేజీ తరువాయి)

మన కంత ప్రమాదకరమైనవిగావు. అసలు సమస్యల్లా, మన కంటోన్మెంటులం గమనించకయితరుల నలుసులు చూపటం, మనం పరిస్థితులమధ్య వుండాలో చూచుకొనక, శాంతి, ఆర్థికాభివృద్ధిని గురించి యితరులకు అసక్తికరంగా చెప్పటం-వీటన్ని టికిమించి మనల్ని మనం గౌరవించుకునే తీరులో ప్రజాస్వామాన్ని రూపొందించుకొనకపోవటం పై వాదురాక్రమణ సందర్భంలో అమెరికా తక్షణ సహాయం చేసినందున తనసమస్యలు అడుగునవడ్డాయి. రక్షణమంత్రిని మినహాయిస్తే మిగిలినవారికి 1962 సంఘటన ఏదోఒక సీడకలగాతస్వ మరేవిధంగానూ కదలించలేదు.

పై పా కదలించి వదలిపెట్టిన సమస్యను పాకిస్తాన్ లేవనించినందుకు వారికి మనం కృతజ్ఞులంగా వుండాలి. ఆదునిక యుద్ధంతో పోల్చితే, గత సెప్టెంబరులో జరిగింది ఒట మాత్రమే కాని భారత దేశ రూపురేఖల్ని మార్చటానికి అది తోడ్పడుతుంది. మాటల మమతలో శకాన్నాలుగా విస్మరించిన సత్యాన్ని గుర్తించే అవకాశం లభించింది. స్నేహం అన్ని సమయాల్లో యిచ్చి పుచ్చుకునే తీరులో వుండదనిమనం చేర్చుకుంటున్నాం. వ్యక్తిస్థాయిలో స్నేహాలకు భిన్నంగా దేశాలమధ్య స్నేహం సంబంధాలు వుంటాయని తెలుసుకుంటున్నాం. మన ల్ని మెచ్చుకునేవారే అవసరాల్లో మనకు అడగా నిలబడకపోగా, అసలీ విధానాన్ని వెక్కిరించవచ్చునని మనకిప్పుడు తెలిసివస్తున్నది. కూటమిలో నలు దేశాలు పెద్దదేశానికి అన్ని సమయాల్లోమా ఉపగ్రహాలుగా వుండనక్కర్లేదని కనిపిస్తుంది. బ్రిటిష్ పత్రికలు, బి. బి. సి అమెరికాలో కొన్ని పత్రికల ధోరణినిబట్టి ఎవరి కారణాన్ని వారు అంటి పెట్టుకొని వున్నంతమాత్రాన యితరులకు సానుభూతి కలగదనేది స్పష్టమైంది. గమనించ వలసినదేమంటే యుద్ధరంగంలో మారిపోయే రక్షణవ్యవస్థ కాంతి సమయంలోనూ నిర్విరామంగా కొనసాగాలి. అలాంటప్పుడు పైతం ఒకానొక ప్రత్యేక సమస్యవల్ల సానుభూతి పొందజాలకపోవచ్చు. భారత దేశంలో పత్రికలు పైతంతమనిమనుష్యులు నచ్చినప్పుడు అనుకున్నదల్లా నిష్పాతంగా వ్రాస్తున్నాయి. అందించటంలేదు. మన దేశాలకు పన్నిహితంగా వున్న దేశాలకు కష్టంవచ్చినప్పుడు మనమూ ఆదుకొనని సందర్భాలు శేకపోలేదు. ఆమాటకొస్తే ఏ రెండు దేశాలమధ్యా అన్ని సమస్యలూ పరిష్కారం వుండవు. కనుకనే అన్ని విషయాల్లోనూ నిర్ధించటం ఎవరికైనా అసంభవమే. మానసిక పరిణతి పాదించిన దేశం విమర్శలకు భయపడదు సరిగదా కొన్ని సందర్భాలలో పోయి నిరాకరణను పైతం లక్ష్యపెట్టదు. అయితే పాయికమైన విషయాలకు దెబ్బతగలనంతవరకు విమర్శలు లెక్కచేయనక్కరలేదు. దేశాల మధ్య స్నేహం అంటే బాలా నీరులుగా వుండటం అదేది ఉన్నత పదవుల్లో వున్నవారు పైతం అవగాహన చేసుకోవాల్సి వుంటుంది (అలాంటి అవగాహన చిన్నలు కీ॥శే॥ లాల్ బహదూర్ హయాంలో కొంత పెంపొందటం సమంచవచ్చు. పాకిస్తాన్ పోరాటాలకు ముందే కీ॥శే॥ లాల్ బహదూర్‌కు సమయజ్ఞత వున్నట్టు బుజువైంది. ఈ విషయంలో పత్రికల ధోరణి స్థానీయులకు న్యాయంగా పరికించాలంటే-ఫ్రాంక్ మోరేస్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వ్రాసిన వ్యాసం 1966. అక్టోబరు 11, హాంబెడ్ లో ఎన్. జె. జాన్ పోరియా వ్యాసం, టైమ్స్ ఆఫ్ ఇండియాలో 1965 సెప్టెంబరు 27వాటి వ్యాసం చూడవచ్చు)

అంతర్జాతీయ రంగంలో స్నేహితులకి హద్దులు గమనిస్తే రెండుసమస్యలు తెలుస్తయి. మొదటిది కొన్ని సందర్భాలలోనీకాకిగా వుండటానికై తేసేసిద్ధపడితే తప్ప ఏ దేశానికి ఆత్మగౌరవంరాదు. రెండవది దేశభద్రతకు ఎంతసహాయమైనా చేయటానికి సిద్ధపడిన స్నేహరాజ్యం ఒకానొక సందర్భంలో కొన్ని కారణాలు పురస్కరించుకొని సహాయం చెయ్యకపోయినా ఏ కారణంగా వుండేదుకు సిద్ధపడాలి పైగా అట్టి మెటం సందర్భంలో అమెరికా జారిధోరణిబట్టి ఒకపారి సహాయం చేస్తే మరోసారి దేస్తుందో సమ్మతిగా లేదనేది తేలింది. (మూడు సంవత్సరాలకు పూర్వంకిన్నా నేడు రష్యా ధోరణి కూడా స్పష్టమవుతుంది. పైగా ఇండియా మధ్య భారీ యుద్ధం సంభవిస్తే అందులో అమెరికా జోక్యం కల్పించుకుంటే, రష్యా ఏమిచేస్తుందో చెప్పడం కష్టం. అలాంటప్పుడు పై కాకమ్యూనిజపు వునికి కేవలమాత్రం కదా మరి ఒక్కొకమారు సహకారం, సహయం అందనంతమాత్రాన విచేచన కోల్పోవటంలోనే రాజ్యాంగగౌరవత్తిల గొప్పతనం యిమిడి వుంటుంది. మనదేశంలో వున్న అమెరికా వ్యతిరేకతను కీ॥శే॥ లాల్ బహదూర్ ప్రోత్సహించక పోవటం, కొన్ని పత్రికలు పై తం నిబ్బరంగా వుండటాన్ని బట్టి మన పరిణతి సూచిస్తున్నది. నిరోజాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ కూడా పార్లమెంటులో జాలామట్టుకు నిశాయించుకుని మాట్లాడుతున్నారు. కాని మన ఆకాశవాణి కార్యక్రమాలు-ముఖ్యంగా గత ఆగస్టు, సెప్టెంబరులో; విపరీతమైనవి-కేవలం కాంగ్రెస్‌లో ఒక ముఠాకు మద్దతు నిచ్చేవిగా మాత్రమే వున్నయ్ తప్ప దేశ క్షేమానికి తగినట్టుగా మాత్రంలేవు

ఇటీవల జరిగిన పోరాటంలో పాకి